

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## నాడు ఎన్నికల లబ్ధికి గొడ్డలి వేటుతో బాబాయి ప్రాణం తీశారు

## నేడు పింఛన్ల పంపిణీ జాప్యం చేసి

# అవ్వా తాతల ప్రాణాలు తీస్తున్న జగన్‌రెడ్డి

- రూ. 13 వేల కోట్లు కాంట్రాక్టర్లకు కట్టబెట్టడం వల్లే పింఛన్లకు నిధుల కొరత...
- జగన్‌రెడ్డి ప్రోద్బలంతో ఇంటివద్దే పెన్షన్ల పంపిణీకి అడ్డుపడుతున్న సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి
- చంద్రన్న వస్తాడు ఇంటివద్దకే రూ.4000 పింఛన్ పంపిస్తాడు
- రూ.200 పింఛన్‌ను రూ.2000 చేసింది కూడా చంద్రన్నే
- జగన్‌రెడ్డి బిడ్డ కాదు క్యాన్సర్ గడ్డ అని పింఛనుదారులు తెలుసుకుంటున్నారు



1. 3వ తేదీ 9.00 గంటల నుండి పింఛన్లు పంపిణీ చేస్తామని జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించింది. పింఛన్ల కోసం సచివాలయాలకు వచ్చిన ఎక్కువ మందికి పింఛన్లు ఇవ్వలేదు. ఖజానాలో నిధులు లేనందునే పింఛన్ల పంపిణీ సరిగా జరగలేదు.
2. రూ.13 వేల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చి ఖజానాను ఖాళీ చేయడం వలనే పింఛన్ల పంపిణీ ఆలస్యమవుతోందన్న తెలుగుదేశం ఆరోపణ నిజమని ఈ రోజు రుజువైంది. జగన్‌రెడ్డి ప్రభుత్వం తమ కుట్రలను కప్పిపెట్టుకోవడం కోసం తెలుగుదేశంపై నిందలు మోపారని ఈ రోజు పింఛన్ల పంపిణీ ఆలస్యం ద్వారా రుజువైంది.
3. జనవరి 23న ఆసరా బటన్ నొక్కారు. ఫిబ్రవరి 16న చేయూత బటన్ నొక్కారు. ఫిబ్రవరి 29న పామర్రులో విద్యా దీవెన బటన్ నొక్కారు. మార్చి 14న ఈబీసీ నేస్తం బటన్ నొక్కారు. ఆరోగ్య శ్రీకి బకాయిలు చెల్లించలేదు. కానీ, మార్చి 16 నుంచి 30వ తారీఖు వరకు 15 రోజుల్లో తన అనుకూల కాంట్రాక్టర్లకు రూ.13వేల కోట్లు జగన్‌రెడ్డి దోచిపెట్టాడు. దీని వల్లే నిధుల కొరత ఏర్పడిందనేది వాస్తవం. ఈ మోసాన్ని కప్పిపెట్టుకోవడానికి జగన్‌రెడ్డి ఎన్నికల కమిషన్‌పై, నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌పై, టీడీపీపైన దుష్ప్రచారం చేయిస్తున్నాడు.
4. ఇంటివద్దే పింఛన్ల పంపిణీకి కలెక్టర్లు సరేనన్నా, అందుకు విరుద్ధంగా వ్యవహరించిన సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డిని వెంటనే ఆ బాధ్యతల నుండి ఎన్నికల కమిషన్ తప్పించాలి.
5. పింఛన్లు సకాలంలో ఇళ్ల వద్దనే పంపిణీ చేయకపోతే సీఎస్ జవహర్‌రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డి సీఎం జగన్మోహన్‌రెడ్డిపై ఎన్నికల కమిషన్ తగు చర్యలు తీసుకోవాలి.
6. జగన్‌రెడ్డి స్వార్థ రాజకీయం వల్లే పింఛనుదారులు, వాలంటీర్లు నష్టపోతున్నారు. చంద్రబాబు సీఎం కాగానే ఇంటి వద్దకే నెలకు రూ.4,000 పింఛన్ అందిస్తారు. గతంలో రూ.200 ఉన్న పింఛన్ రూ.1,800 పెంచి రూ.2000 చేసింది కూడా చంద్రబాబు గారే.
7. గతంలో ఎన్నికల లబ్ధి కోసం గొడ్డలివేటుతో బాబాయిని క్రూరంగా నరికి చంపించారు. కోడికత్తి డ్రామా ఆడి దళిత యువకుడి జీవితం బలిపెట్టారు. ఈ దుర్మార్గాలను చంద్రబాబుకు అంటగట్టి జగన్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేశాడు.

*జగన్‌రెడ్డి బిడ్డ కాదు*
*క్యాన్సర్ గడ్డ*



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



# జగన్‌ది శవరాజకీయం

- పింఛను సొమ్ము కాంట్రాక్టర్లకు దోచిపెట్టాడు
- పండుటాకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు
- పులివెందుల కంటే దారుణంగా కోనసీమ
- జగన్‌ది సంక్షేమం కాదు సంక్షోభం
- వైసీపీ ఎన్నికల గుర్తు 'గొడ్డలి' పెట్టుకోవాలి
- టీడీపీ, జనసేన, బీజేపీ జెండాలు వేరైనా అజెండా ఒక్కటే
- రామచంద్రాపురం ప్రజాగళం సభలో చంద్రబాబు

2

పండుటాకుల ప్రాణాలతో జగన్‌రెడ్డి చెలగాటమాడుతున్నాడు. జగన్‌ది శవరాజకీయం. అవ్వాతాతల పింఛను సొమ్మును కమీషన్ల కక్కుర్తితో కాంట్రాక్టర్లకు దోచిపెట్టాడు. పింఛను అందలేదన్న బాధతో, అందుతుందో లేదోనన్న బెంగతో లబోదిబోమంటున్న లబ్ధిదారులను చూసీ జాలి చూపించని దుర్మార్గుడు జగన్. చేతకాకపోతే జగన్ తప్పుకోవాలి. ఒక్కరోజులో పింఛను పంపిణీ సమస్యను పరిష్కరిస్తా. నేలరాలిన వాళ్లవి ప్రభుత్వ హత్యలే. జగన్ అహానికి బలైపోయినవాళ్లే. ఆ పాపం అతన్ని దహించకపోదు. రాష్ట్రంలో శవ రాజకీయాలకు తెరలేపిన జగన్‌ను -ప్రజలు క్షమించరుగాక క్షమించరు.

## జగనాసుర పాలిట పశుపతినే 3లో

77

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



పింఛన్ల పంపిణీపై వైసీపీ చేసిన రాజకీయం వికటించింది. జాప్యం నెపాన్ని విపక్షాలపైనెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైసీపీ చేస్తున్న దుష్ట ప్రయత్నం రెండు ముసలి ప్రాణాలను బలి తీసుకుంది. ప్రభుత్వం సొమ్ములు సిద్ధం చేయలేదన్న కథనాలు పెన్షనర్లను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి.

ఒంటరినని అంటూనే
జనంతోన చెలగాటం!
పేదవాళ్ల కడుపుగొట్టి
పెద్దోళ్లకు భోజనం!!

నువ్ చూపిన ప్రతాపాలు
చూడు.. తీసె ప్రాణాలు!
అహంభావి ప్రకోపాలు
ముదుసలులకు కంటకాలు.!!

పింఛనుపై నాటకాలు
దిగజారుడు చర్యలే..
తిరగబడును లబ్ధిదారు
ఓటు వాత పెట్టులే!!

బండారం తెలిసిపోయె
జనాలింక నమ్మరుగా!
కూటమితో కలిసి నడిచి
బటను నొక్కగలరుగా...!!

-మహాదేవ

## నేటి నుంచి భువనమ్మ
# నిజం గెలవాలి



- కడప, నంద్యాల లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటన
- తొలిరోజు 5, మొత్తం 12 కుటుంబాలకు పరామర్శ

'నిజం గెలవాలి' నినాదంతో భువనమ్మ బయల్దేరింది.. కష్టాల్లోవున్న కార్యకర్తలను వెతుక్కుంటూ. చంద్రబాబు అరెస్టయ్యారన్న పిడుగుపాటు వార్తకు గుండెలాగిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేందుకు, ధైర్యాన్నిచ్చేందుకు భువనమ్మ బయల్దేరింది. ఈ పర్యటనలో కడప, ప్రొద్దుటూరు, డోన్, నంద్యాల, శ్రీశైలం, పాణ్యం, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ బిడ్డల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించనుంది. అమ్మ రాక కోసం, ఆమె చూపించే ఆదరణ కోసం కార్యకర్తల కుటుంబాల వేయి కళ్లతో ఎదురు చూస్తుండటం తెలిసిందే. 5

### సీఎస్‌ను విధుల నుండి తప్పించాలి: వర్ల
6

### మానవత్వం లేని జగన్‌రెడ్డి: దేవినేని
5

### డీజీపీ, ఇంటెలిజెన్స్ చీఫ్ నేతృత్వంలోనే ఫోన్ ట్యాపింగ్: బుచ్చి
6

### కుట్రపూరితంగానే పించన్ల జాప్యం - దువ్వారపు, వేమూరి
7



## వాళ్ల డీఎన్ఏలోనే శవ రాజకీయం

### వైసీపీది ఫేక్ బతుకని మండిపడ్డ లోకేష్

వైసీపీ బతుకే ఓ ఫేక్. వాళ్ల డీఎన్ఏలోనే శవ రాజకీయముంది. 2014లో తండ్రి శవం. 2019లో బాబాయ్ శవం. 2024లో పింఛను మీద బతికే ఓ పండుటాకు శవం. సహజంగా మరణించిన వృద్ధురాలి మృతదేహంతో చంద్రబాబు ఇంటిదగ్గర రాజకీయం చేద్దామన్న జోగి రమేష్‌ని బంధువులే బండబూతులు తిట్టారు. దీంతో జోగిఅక్కడినుంచి పరారయ్యాడు. ఇదీ వైసీపీ బాగోతం. దాని నీచాతినీచమైన శవరాజకీయం! 6

# జగనాసుర పాలిట పశుపతినే

- ప్రజలకోసం ఎన్ని అవమానాలకైనా సిద్ధం
- మానవాళి కోసం గరళాన్ని మింగినవాడినే..
- రాక్షస చెరనుంచి రక్షించడమే నా లక్ష్యం
- మత్తు పదార్థాలతో జాతిని నాశనం చేస్తున్నాడు
- అప్పుడు కోడికత్తి.. ఇప్పుడు పింఛనుపై డ్రామాలు
- కోనసీమలో కుల రాద్ధాంతాలు సృష్టించారు..
- జనంతో ఆటాడుతున్న జగన్‌ను తరిమికొడదాం
- కొత్తపేట ప్రజాగళంలో చంద్రబాబు నిప్పులు



రావులపాలెం (చైతన్యరథం): మానవాళి సంక్షేమానికి పరమశివుడు గరళాన్ని మింగినట్టే.. ప్రజలను కాపాడుకోడానికి తానూ ఎన్ని అవమానాలు, అవహేళనలు, దాడులనైనా ఎదుర్కొంటానని చంద్ర బాబు తీవ్ర స్వరంతో ఉద్ఘాటించారు. జగనాసుర చెరనుంచి ప్రజలను రక్షించడానికే కంకణం కట్టుకున్నానని, అందుకు జగన్ పాలిట పశుపతినేనని చంద్రబాబు తీవ్రస్వరంగా అన్నారు. వైసీపీ ఎన్నికల సభలో 'పశుపతి' అంటూ జగన్ వ్యాఖ్యానించడపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. మలివిడత ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో భాగంగా రావుల పాలెంలో గురువారం నిర్వహించిన సభలో వైసీపీ పాలనా వైఫల్యంపై చంద్రబాబు విరుచుకుపడ్డారు.జగన్ వ్యాఖ్యలకు కౌంటరిస్తూ.. 'నాపై ఎన్నో రకాల దాడులు చేశారు. అవహేళనలు చేశారు. అటు పవన్ కల్యాణ్‌పైనా నిందలేశారు. మేము అన్ని రకాల అవమానాలను భరించాం. ఒకే నిబద్ధత, ఒకే ఆలోచనతో నిలబడ్డాం. తెలుగుజాతిని కాపాడు కోవాలనే లక్ష్యంతో అన్ని రకాల దాడుల్ని ఎదుర్కొన్నాం. దాడులు ఎదుర్కోవడమే కాదు, బుల్లెట్ మాదిరిగా దూసుకెళు న్నాం' అని పరోక్షంగా జగన్‌కు అల్టిమేటం ఇచ్చారు. రాయలసీమ.. కోనసీమ.. ఇలా ఎక్కడ చూసినా ప్రజాగళానికి స్పందన చూస్తుంటే, గెలుపు మనదేనన్న ధీమా కళ్లముందు కనిపిస్తోంద న్నారు. 'నూటికి నూరుశాతం అధికారంలోకి వస్తున్నాం. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నాం. రావులపాలెం అంటే గేట్ వే ఆఫ్ కోనసీమ. ఆకలితోటున్న సింహం వేటకోసం ఎదురు చూసినట్లు, రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం చూస్తున్నారు. రెండు బటన్లు నొక్కి వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలిపేయడానికి సిద్ధంగా ఉన్నారు' అని కరతాళ ధ్వనులమధ్య చంద్రబాబు ప్రకటించారు.

### కోనసీమను భ్రష్టుపట్టించారు

ప్రశాంతతకు మారుపేరైన కోనసీమను వైసీపీ గ్యాంగులు భ్రష్టుపట్టించాయని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడూ లేనిది దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, కబ్జాలు, అక్రమకేసులు, వసూళ్లు, కుల రాజకీయాలు, మాఫియా, గంజాయి, డ్రగ్స్ దారుణాలు కోనసీమకు వచ్చాయని, ఇక్కడ జగ్గిరెడ్డి అవినీతికి.. అక్కడ జగన్‌రెడ్డి అవినీతికి అంతు లేకుండా పోయిందన్నారు. 'జగన్ గ్యాంగ్ మహా దోపిడీకి రాష్ట్రం బలైపోయింది. తెలుగుదేశం జనసేన బీజేపీ కలిసింది ప్రజల కోసమే. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ మొదటి నుంచీ ఒకే మాటపై ఉన్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదు, రాష్ట్రానికి పట్టిన శని పోవాలని. రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. అభివృద్ధిని గాడిలో పెట్టడం కోసమే బీజేపీతో కలిసి ముందుకెళ్తున్నాం. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలబడాలి. పూర్వ వైభవం కల్పించాలన్నదే తెలుగుదేశం ఏకైక లక్ష్యం' అని చంద్రబాబు ఉద్వేగంగా ప్రకటించారు.

### శవ రాజకీయాలకు పేటెంట్ జగన్

గత ఎన్నికల సమయంలో బాబాయిని గొడ్డలితో నరికి చంపి సానుభూతితో గెలిచాడు. ఆ విషయాన్ని జగన్ రెడ్డి చెల్లెలే బయటపెట్టింది. షర్మిలను ఎంపీగా నిలబెట్టమన్నందుకే హత్య చేశాడని చెప్పింది. సొంత బాబాయిని చంపే వారు మనకు అవసరమా? కోడికత్తి డ్రామాలాడే వ్యక్తులు మనకు అవసరమా? అంటూ చంద్రబాబు ప్రశ్నించారు. వద్దు వద్దు అంటూ ప్రజల నుంచి సమాధానం రాబట్టారు. కొత్తగా పింఛన్ వ్యవస్థపై రాజకీయం మొదలు పెట్టాడని దుయ్యబట్టారు. ఎన్టీఆర్ రూ.30తో పెన్షన్ మొదలు పెడితే.. 2014లో ముఖ్యమంత్రి అయ్యాక రూ.2000కు పెంచాను. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మూడు వేలు ఇస్తానని ఆశపెట్టి, దిగిపోయే సమయానికి రూ.3000కు తీసుకొచ్చాడు. అదే నేను అధికారంలోకి వచ్చి ఉంటే.. తొలి రోజున రూ.3000 అందించేవాడిని. ఇప్పుడు మాటిస్తున్నా.. రేపు అధికారంలోకి రాగానే రూ.4000 ఇస్తా అని చంద్రబాబు హర్షధ్వానాల మధ్య హామీ ఇచ్చారు. పింఛను పంపిణీ విషయంలో వైసీపీ దిగజారుడు రాజకీయానికి తెగబడిందని విమర్శించారు.వాలంటీర్లు రాజకీయం చేయడానికి వ్యతిరేకం తప్ప, వాలంటీర్ల వ్యవస్థకు కాదని, రాజకీయాలకు తటస్థంగా ఉండాలని సూచించారు. 'అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తానని చెప్పాను. బాగా చదువుకున్న వారు కూడా రూ.5 వేల వాలంటీర్లుగా ఉండిపోయారు. అలాంటి వారికి ఉన్నత జీవితం కల్పిస్తానన్నాను. దీంతో వాలంటీర్లను వైసీపీ కార్యకర్తలుగా వాడుకోవడానికి ప్రయత్నించారు. వాలంటీర్లు పెన్షన్లు పంపిణీ చేయడానికి వీల్లేదని, ప్రభుత్వ ఉద్యోగులే చెల్లించాలని ఎన్నికల కమిషన్ చెప్పింది. గ్రామ సచివాలయాల్లో 1.30లక్షల ఉద్యోగులున్నారు. ఒక్కొక్కరు సగటున 40 మందికి ఇస్తే ఒకట్రెండు రోజుల్లో పూర్తైపోతుంది. కానీ, కోడి కత్తి డ్రామా కమల్ హాసన్ ఏం చేశాడో చూస్తున్నాం. బాబాయిని చంపి సానుభూతితో ఓట్లు అడిగాడు. కోడికత్తితో మరికొంత సానుభూతి సంపాదించాడు. ఇప్పుడు వృద్ధుల్ని చంపేసి.. మనవల్ల చనిపోయారని డ్రామాలాడేందుకు కోడికత్తి కమల్ హాసన్ ప్రయత్నిస్తున్నాడు' అని జగన్‌పై విరుచుకుపడ్డారు.

### టీడీపీ కడుపు నింపితే.. జగన్ కడుపు కొడుతున్నాడు

అధికారులు, చీఫ్ సెక్రటరీ ఈ డ్రామాలకు సహకరించడం సిగ్గుచేటు. ఒక్క నెల ఇళ్ల వద్దకే పెన్షన్లు ఇవ్వలేరా? ప్రతిపక్షాలపై బురదజల్లడం కోసం పెన్షన్లు ఇవ్వకుండా ఆపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రోజు అన్న క్యాంటీన్లతో పేదలందరికీ రూ.5కే కడుపు నిండా అన్నం పెట్టాం. మూడు పూటలా భోజనం చేస్తే అయ్యే ఖర్చు నెలకు రూ.450. అంటే ఇంకా రూ.1550 మిగిలేది. కానీ నేడు అన్న క్యాంటీన్లు ఎత్తేశాడు. పైగా వృద్ధులతో శవ రాజకీయాలు చేస్తున్నాడు. శవ రాజకీయాలు, తప్పుడు రాజకీయాలను ఎండగట్టాలి. ఫేక్ ప్రచారాలు, తప్పుడు హామీలతో రాజకీయ లబ్ధిపొంది రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నాడు. ప్రభుత్వ ఖజానా మొత్తాన్ని ఖాళీ చేశాడు. ఈరోజు 3వ తేదీ. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిచ్చావా? పెన్షన్లు ఇచ్చావా? ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులున్నాయా? నాటకాలాడి ప్రజల్ని రెచ్చగొట్టాలనుకుంటే చూస్తూ ఊరుకోను. వృద్ధులు, దివ్యాంగులు, వితంతు వులకు ప్రజలంతా అండగా నిలవండి. పెన్షన్లు అందుకునే వరకు తోడుగా ఉండాలని కోరుకుంటున్నా అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

### కోనసీమలో కులం పేరుతో రాద్ధాంతం సిగ్గుచేటు

జగన్‌రెడ్డి సైకో మనస్తత్వంతో ఏ ఒక్కరూ కంటి నిండా నిద్రపోయింది లేదు. పోలీసుల్ని గోడలు దూకించి.. ఏమీ లేని చోట కూడా కేసులు పెట్టి అవస్థలపాలు చేశాడని దుయ్యబట్టారు. నాకు నచ్చిన ప్రాంతం కోనసీమ. ప్రశాంతకు మారుపేరుగా ఉండే ప్రాంతమిది. అలాంటి కోనసీమలో చిచ్చు పెట్టారు.

- (మిగతా వివరాలు 4లో)

### మద్య నిషేధం అంటూనే కల్తీమద్యం

మద్య నిషేధం చేశాకే మళ్లీ ఓట్లు అడుగుతా అన్నాడు. అమలు చేశాడా? ఎన్నికలకుముందు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకుని, అధికారంలోకి వచ్చాక కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నాడు. నిషేధం గాలికొదిలేసి.. రూ.60 ఉండే క్వార్టర్ రూ.200 చేశాడు. రూ.140 ఎవరి జేబుల్లోకి పోతోంది? తన ఆదాయం కోసం, తన ఖజానా నింపుకోవడం కోసం ప్రజల ప్రాణాలు తీసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని చంద్రబాబు దుయ్యబట్టారు. మద్యం తయారు చేసేది వీళ్లే, సరఫరా చేసేది వీళ్లే, అమ్మేది వీళ్లే. నిషేధం పేరుతో మళ్లీ ఓట్లు అడిగేది వీళ్లే. ఐదేళ్లుగా పరదాలు కప్పుకుని తిరిగాడు. ఆకాశంలో వెళ్తే కూడా చెట్లు నరికేస్తున్నాడు. ఇప్పుడు మరోసారి మోసపూరిత హామీలతో వస్తున్నాడు. అలా వచ్చిన వ్యక్తిని ప్రజలంతా ఏకమై నిలదీయాలి. మద్య నిషేధం చేయకుంటే ఓటుఅడిగే హక్కు లేదని నిలదీయాలి అని పిలుపునిచ్చారు. నాశిరకమైన బ్రాండ్లతో అనారోగ్యం బారిన పడేసి వేలాది ప్రాణాలు బలిగొన్నాడు. గంజాయి తీసుకొచ్చి ప్రజలను మత్తులో ముంచుతున్నాడు. విశాఖకు ఏకంగా 25వేల కిలోల డ్రగ్స్ తీసుకొచ్చాడు. యువత జీవితాలను చిదిమేసి ఖజానా నింపుకుంటున్నాడు. కిరాయి కొట్లలోనూ గంజాయి అమ్మే పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితిని ఉపేక్షిస్తామా? అని నిలదీశారు. ఐదేళ్లు వైసీపీ నేతలు నియోజకవర్గానికి ఏం చేశారు? గంజాయి, డ్రగ్స్‌కి అలవాటు పడితే ఎవరూ మన చేతుల్లో ఉండరు. జాతి నిర్వీర్యమైపోతుంది. ప్రజలంతా ఆలోచించాలి. డ్రగ్స్, గంజాయి, కల్తీ మద్యం జోలికి వెళ్లొద్దు. మీ కుటుంబాలకు శోకం మిగల్చొద్దు అని చంద్రబాబు చైతన్నాన్ని నూరిపోశారు.





# జగనాసుర పాలిట పశుపతినే

3వ పేజీ తరువాయి



కులం పేరుతో రాద్ధాంతం సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టిన జగన్‌కు రైతు, రైతు కూలీ ఓటేస్తారా? అని నిలదీశారు. సబ్సిడీలు లేవు? నీళ్లు రావు, గిట్టుబాటు ధరలు అందవు. రూ.12500 ఇస్తానని చెప్పిన ఈ దొంగ కేంద్రమిచ్చే రూ.6000ను తన ఖాతాలో వేసుకున్నాడు. మనం కట్టిన ఇళ్లకు రంగులేసుకుని రిబ్బన్లు కట్ చేసుకున్నాడు అని విమర్శించారు. దేశంలోనే అత్యధిక అప్పులుగల రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. ప్రతి రోజూ సగటున మూడు రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఎక్కడి నుండో వచ్చిన కాటన్ దొర ధవళేశ్వరం బ్యారేజీ కట్టినందుకు దేవుడిలా కొలుస్తున్నారు. అలాంటి ప్రాంతంలో క్రాప్ హాలిడే ప్రకటించిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి అని చంద్రబాబు నిప్పులు చెరిగారు. రాష్ట్ర విభజన తర్వాత పోలవరం కట్టే బాధ్యత మనకి వచ్చిందని, ఐదేళ్లలో 72 శాతం పనులు పూర్తి చేశామన్నారు. 2020 టార్గెట్ పెట్టుకుని పనులు చేపట్టామని వివరిస్తూ, తాను అధికారంలోవుండి ప్రాజెక్టు పూర్తైవుంటే గోదావరి జిల్లాల్లో మూడు పంటలు పండేవన్నారు. కానీ, జగన్‌రెడ్డి పోలవరం ప్రాజెక్టుని నిర్వీర్యం చేశాడని, ధాన్యం సేకరణకు సంచులు కూడా ఇవ్వలేని దిక్కుమాలిన స్థితిలో జగన్‌రెడ్డి ఉన్నాడని ధ్వజమెత్తారు. ధాన్యం అమ్ముకోవాలంటే కూడా ఎదురులంచాలివ్వాల్సిన దుస్థితి కల్పించాడన్నారు. క్వార్టర్ బాటిల్ ఇచ్చి, కులం, మతం ప్రాంతం పేరుతో చిచ్చు పెట్టి చలికాచుకోవాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. రావులపాలెంలో రెడ్లు ఎక్కువ. జగ్గిరెడ్డికి తప్ప ఏ రెడ్డికైనా న్యాయం జరిగిందా?కాంట్రాక్టర్లు,ఫైనాన్షియర్లు, వ్యాపారస్తులు అంతా నాశనమైపోయారు. తాను బాగుంటే చాలు అనేలా జగన్ వ్యవహరిస్తున్నాడని చంద్రబాబు విమర్శలు గుప్పించారు.

### అక్కాను ఆదుకునే బాధ్యత నాది

కోనసీమలో 2లక్షల ఎకరాల్లో అక్వా సాగవుతోంది. దేశంలోనే ఆక్వా ఎగుమతుల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. జగన్‌రెడ్డి వచ్చాక ఖర్చు మూడు రెట్లు పెరిగింది. మద్దతు ధర రావడం లేదు. సీడ్, మందులు, సెస్ అన్నీ పెంచేశాడు. రూ.300వచ్చే కరెంటు బిల్లు రూ.1500 అయింది. ఆక్వా రంగం కుదేలైంది. రూ.1.50కి యూనిట్ ఇస్తానని జోన్, నాన్ జోన్ అంటూ నిబంధనలు పెట్టి మోసం చేశాడని విమర్శించారు. నేను హామీ ఇస్తున్నా, ఆక్వరంగాన్ని కాపాడుతా. రూ.1.50కే యూనిట్ ఇచ్చే బాధ్యత తీసుకుంటా. ఆర్టీసీ, పెట్రోల్ డీజిల్, లిక్కర్ సహా అన్ని ధరలూ పెరిగాయి. కానీ ప్రజల ఆదాయ పెరగలేదు. ఇలాంటి దుర్మార్గుడు ఉంటే, మన బతుకులు చితికిపోతాయి. జాగ్రత్తపడాలని చంద్రబాబు హితవు పలికారు.

### బడుగు వర్గాల సంక్షేమం నా బాధ్యత

నా బీసీలు అంటూనే 30 సంక్షేమ పథకాలు రద్దు చేశాడని, నా ఎస్సీ అంటూనే ఇదే కోనసీమలో అంబేద్కర్‌ని అవమానించాడని, జగన్ చూపించే ప్రేమ అదేనని వివరించారు. దారుణాన్ని అడ్డుకున్న యువకులపై కేసులు పెట్టి జైల్లో పెట్టాడంటూనే, ఒక ఎమ్మెల్సీ దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని చంపేసి డోర్ డెలివరీ ఇచ్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. దళితులకు ఎవరికైనా పైసా ప్రయోజనం కలిగిందా? అంబేద్కర్ రాసిన రాజ్యాంగం రాష్ట్రంలో అమలవుతోందా? సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారు. కేంద్ర పథకాలు జగన్‌రెడ్డి దూరం చేశాడని దుయ్యబట్టారు. దళితులకు సబ్ ప్లాన్ పక్కాగా అమలు చేసే బాధ్యత నేను తీసుకుంటా. గోదావరి జిల్లాలో భవిష్యత్తులో ఎమ్మెల్సీ ఇచ్చి తీరుతా. శెట్టి బలిజలకు ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో అవకాశం కల్పించాం. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. పేదరికం లేని సమాజమే నా లక్ష్యమని చంద్రబాబు వివరించారు. 'మైనార్టీలకు ఇచ్చే రంజాన్ తోఫా, దుల్హన్ లాంటి పథకాలు ఎత్తేసి నా మైనార్టీ అంటాడు. కాపులకు జగన్ రెడ్డి ఏం న్యాయం చేశాడో చెప్పగలరా? రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తాని చెప్పిన జగన్‌రెడ్డి కాపులకు పైసా ఖర్చు చేయలేదు. ఇలాంటి రాజకీయాలు చేసే వారి మాటలు ఇంకా వింటామా? కాపులకు ఎవరేం చేశారో.. ప్రజలకు చెప్పే ధైర్యం ఈ




వైసీపీ నేతలకు ఉందా?' అని నిలదీశారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు కంచుకోట. కాపుల్లో కూడా పేదలు ఉన్నారనే లక్ష్యంతో కాపులకు న్యాయం చేశాం. అప్పులు చేసి పంచడం కాదు.. సంపద సృష్టించి, ఆదాయం పెంచి పేదలందరికీ పంచుతాను. ఇచ్చిన ప్రతి రూపాయిని రెట్టింపు చేసుకునేలా మార్గాలు చూపిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

### 11సార్లు డీఎస్సీ వేసింది టీడీపీ. మరి నువ్వు?

డ్వాక్రా సంఘాలు తెచ్చి ప్రతి మహిళకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించింది తెలుగుదేశం. ఆస్తి హక్కు కల్పించింది ఎన్టీఆర్. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తెచ్చింది ఎన్టీఆర్. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెట్టి చదువుకునేలా ప్రోత్సహించింది తెలుగుదేశం. వంట గ్యాస్ ఇచ్చింది టీడీపీ. మరుగుదొడ్లు కట్టించి తోడుగా నిలిచింది తెలుగుదేశం. కొత్త బిచ్చగాళ్లు వచ్చి అంతా నేనే చేశానంటున్నాడు. నేనేం చేశానని సైకో అడుగుతున్నాడు. 8సార్లు డీఎస్సీ ఇచ్చాను. ఎన్టీఆర్ 3 డీఎస్సీలు పెట్టారు. ఇప్పుడున్న టీచర్లలో 75శాతం నేను నియమించిన వాళ్లే. ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్ రెడ్డి ఒక్కటంటే ఒక్క డీఎస్సీ ఇవ్వలేదు. ఒక్క డీఎస్సీ పెట్టలేని, ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేని దద్దమ్మ నా గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుంది అని చంద్రబాబు ఎద్దేవా చేశారు.

### ప్రజా జీవితాలు మార్చేలా సూపర్ సిక్స్

'ఆడబిడ్డ నిధితో ప్రతి ఆడ బిడ్డకూ నెలకు రూ.1500 చొప్పున ఇంట్లో ఎంత మంది ఉంటే అందరికీ ఇస్తాను. ఆదాయం పెంచడానికి మార్గాలు చూపిస్తాను. గతంలో రూపాయి రూపాయి పొదుపు చేయమన్నాను. రివాల్వింగ్ ఫండ్ ఇచ్చా. ఇప్పుడు ఆ సొమ్ము వేల కోట్లుగా చేరింది. తల్లికి వందనంతో బడికి వెళ్లే ప్రతి బిడ్డకూ ఏటా రూ.15 వేలు ఇస్తాను. ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటా. ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే బాధ్యత తీసుకుంటాను. ప్రతి మహిళకూ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తాను. మా చంద్రన్న ఇచ్చిన రైట్ ప్రకారం బస్సు ఎక్కుతున్నట్లు చెప్పి ధైర్యంగా బస్సు ఎక్కండి' అంటూ చంద్రబాబు తాను అమలు చేయబోయే సూపర్ సిక్స్‌ను వివరించారు.

యువగళం పేరుతో ప్రతి నిరుద్యోగికీ రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. తొలి సంతకం మెగా డీఎస్సీపై పెడతానని హామీ ఇస్తున్నా. జాబు రావాలంటే బాబు రావాలనేది మా నినాదం. 40 రోజులు ప్రతి యువకుడూ పార్టీ కోసం పని చేయాలి. సైకిల్ ఎక్కి కదలండి. 175 అసెంబ్లీ అభ్యర్థులూ రాష్ట్రాన్ని రక్షించుకునే సైనికులు. 175 అసెంబ్లీ సీట్లు గెలవాలి అని బాబు పిలుపునిచ్చారు. అన్నదాతకు ఏటా రూ.20 వేలు అందించి రైతే రాజు అనేలా తీర్చిదిద్దుతా. ఇంటింటికీ మంచినీరు అందిస్తా. పేదరికం లేని సమాజ నిర్మాణానికి పని చేస్తా. పేదరికం లేకుండా చేస్తా. పన్నుల బాదుడు ఉండదు. కరెంటు ఛార్జీలు పెంచం. నాణ్యమైన కరెంటు ఇస్తానని ప్రామిస్ చేశారు.




## కొత్తపేటను తీర్చిదిద్దుతా: చంద్రబాబు

రావులపాలెం (చైతన్యరథం): కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించే బాధ్యత నాది అని చంద్రబాబు హామీ ఇచ్చారు. పచ్చగా ఉండే కొత్తపేటను జగ్గిరెడ్డి మాఫియా ముఠాలకు అడ్డాగా మార్చాడని, మేనమామను షాడో ఎమ్మెల్యేగా పెట్టు కుని బదిలీలు, కాంట్రాక్టర్లలో అవినీతికి పాల్పడు తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పేటలోనూ జగ్గిరెడ్డి మార్క్ అవినీతి కనిపిస్తోంది. లంకల్లో మట్టి మాఫియా, భూకబ్జాలు, సెటిల్మెంట్లు, లే అవుట్లు వేయాలంటే కప్పం కట్టాల్సిన పరిస్థితి దాపురించింది. 250 ఎకరాల్లో పంట సాగు చేసినట్లు చెప్పి బీమా కొట్టేశాడు. ఐదేళ్లలో జగ్గి రెడ్డి చేసిన ఏకైక పెట్టుబడి మద్యం బార్. పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో వందల కోట్లు వెనకేసుకున్నాడు. పంట కాలువల్లో పూడిక తొలగింపూ చేతకాలేదు. భవన నిర్మాణ రంగం నాశనం చేశాడు. కాంట్రాక్టర్లను వేధిస్తున్నాడు. చిన్న కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి కల్పించాడని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే -నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని హామీ ఇచ్చారు.

కొబ్బరిని గతంలో నాఫెడ్ ద్వారా కొనుగోలు చేశాం. అధికారంలోకి రాగానే కొబ్బరి ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటుకు చొరవ తీసుకుంటాను. పనులు చేసి చూపించే బాధ్యత నాది. ఓట్లు వేసే బాధ్యత ప్రజలు తీసుకోవాలి అని పిలుపునిచ్చారు. బండారు సత్యానందరావు సీనియర్ నాయకుడు. ప్రజలంటే ఎంతో అభిమానం ఉండే వ్యక్తి. మరో వ్యక్తి యువకుడు, కోనసీమ ముద్దుబిడ్డ బాలయోగి వారసుడు. దళిత జాతికి వన్నె తెచ్చిన బాలయోగి వారసుడు. స్పీకర్‌గా నియమించి అత్యున్నత గౌరవం కల్పించాను. ఏ నమ్మకంతో ఆ సీట్లో కూర్చోబెట్టానో.. అంతకు మించి న్యాయం చేసిన వ్యక్తి బాలయోగి. కోనసీమలో ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థుల్ని, ఎంపీని గెలిపించండి. అభివృద్ధి చేసి చూపించే బాధ్యత తీసుకుంటా అని హామీ ఇచ్చారు. ఒక్క ఓటు తేడాగా పడినా.. మనకి భవిష్యత్ ఉండదన్న విషయం గుర్తెరగాలన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే సైనికులుగా టీడీపీ జనసేన బీజేపీ కార్యకర్తలు పని చేయాలని, ప్రతి కార్యకర్తనూ ఆదుకునే బాధ్యత తాను తీసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## నేటి నుంచి భువనమ్మ నిజం గెలవాలి

- కడప, నంద్యాల లోక్‌సభ నియోజకవర్గాల్లో పర్యటన
- తొలిరోజు 5, మొత్తం 12 కుటుంబాలకు పరామర్శ

అమరావతి (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటన గురువారం నుంచితిరిగి ప్రారంభమవుతోంది. ఆమె కడప, నంద్యాల పార్లమెంటు నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమఅరెస్ట్ సమయంలో మనస్తాపానికి గురై గుండెపోటుతో మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలను పరామర్శించేందుకు నిజం గెలవాలి పేరిట భువనేశ్వరి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో కడప, ప్రొద్దుటూరు, డోన్, నంద్యాల, శ్రీశైలం, పాణ్యం, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తారు. మొత్తం 12 కుటుంబాలను (నందికొట్కూరులో 1, ప్రొద్దుటూరులో 1, కడపలో 1, పాణ్యంలో 2, శ్రీశైలంలో 3, నంద్యాలలో 2, డోన్‌లో 2) భువనేశ్వరి పరామర్శిస్తారు.

**నిజం గెలవాలి, 04-04-2024 షెడ్యూల్...**

ఉదయం 11:00-కడప విమానాశ్రయానికి చేరుకోనున్న భువనేశ్వరి.

11:20- కడప నియోజకవర్గం, కడప 45వ డివిజన్లో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

మధ్యాహ్నం 12:45 - ప్రొద్దుటూరు నియోజకవర్గం, ప్రొద్దుటూరు మండలం, పెద్దశెట్టిపల్లి గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

3:40 - డోన్ నియోజకవర్గం, బేతంచెర్ల మండలం, హెచ్.కొట్టాల మండలంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

సాయంత్రం 4:25-డోన్ నియోజకవర్గం,బేతంచెర్ల మండలం, గోరుమనుకొండ గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

5:40 - పాణ్యం నియోజకవర్గం, పాణ్యం మండలం, భూపనపాడు గ్రామంలో కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

6:55 - నంద్యాల నియోజకవర్గం, నంద్యాల పట్టణం ఎస్.ఎన్.ఫంక్షన్ హాల్‌లో బస.

### ప్రశ్నించిన వారిని తన్నేందుకా 'సిద్ధం': లోకేష్

అమరావతి: వైకాపా నేతలు 'సిద్ధం' అంటే ఏంటో అనుకున్నానని... ప్రశ్నించిన వారిని తన్నేందుకా? అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎద్దేవాచేశారు. రాష్ట్రానికి రాజధాని ఎక్కడని ప్రశ్నించిన వారిపై ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వైకాపా సైకోలు దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ఇలాంటి దాడులు జరగడం దారుణమన్నారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్‌లో లోకేష్ పోస్ట్ చేశారు.

# ఇళ్లవద్దనే పింఛన్లు ఇవ్వాలి

## ఈసీ, సీఎస్‌కు టీడీపీ నేత వర్ల రామయ్య లేఖ

- అవ్వాతాతలపై ప్రభుత్వ కక్షకు అధికారుల వత్తాసు
- నగదు లేక సచివాలయాల వద్ద వృద్ధుల పడిగాపులు
- ఈసీ ఆదేశాలు ధిక్కరిస్తున్న వైసీపీ కార్యకర్తలు
- లబ్ధిదారులను మంచాలపై మోసుకొస్తున్నా పట్టించుకోని అధికారులు

అమరావతి: వైసీపీ కార్యకర్తలు ఎన్నికల కమిషన్ ఆదేశాలను ధిక్కరిస్తూ పింఛన్‌దారులను మంచాలపై మోసుకొస్తుంటే అధికారులు, పోలీసులు చోద్యం చూస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీ ఆదేశాలను ప్రభుత్వం పాటించకుండా పెన్షన్ దారులను సచివాలయాలకు వచ్చి పెన్షన్ తీసుకోవాలని చెప్పడం దుర్మార్గమైన రాజకీయ కుట్ర అన్నారు. దీనిపై బుధవారం ఎన్నికల కమిషన్‌కు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కి వర్ల రామయ్య లేఖ రాశారు. పేదలపై ప్రభుత్వం కక్ష పట్టినట్లుగా వ్యవహరిస్తుంటే, దీనికి అధికారులు వత్తాసు పలకడం దుర్మార్గమన్నారు. సచివాలయాల్లో పింఛన్లు ఇస్తారని ప్రభుత్వం చెప్పటంతో లబ్ధిదారులు ఉదయం నుంచే అక్కడకు చేరుకుని పడిగాపులు కాస్తున్నా సాయంత్రం వరకు సచివాలయాలకు నగదు చేరలేదన్నారు. మరోపక్క కదలలేని పరిస్థితుల్లో ఉన్న వృద్ధులకు ఇళ్లవద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, వైసీపీ కార్యకర్తలు మంచాలపై వృద్ధులను మోసుకువస్తూ.. ఈసీ ఆదేశాలను ధిక్కరిస్తుంటే అధికారులు, పోలీసులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే నగదు విడుదల చేసి ఇళ్ళ వద్దనే పింఛన్ ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని తెలుగుదేశం డిమాండ్ చేస్తోందన్నారు. లబ్ధిదారులకు జరిగే కష్ట నష్టాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని వర్ల రామయ్య అన్నారు.



# వాలంటీర్లతో పింఛన్ ఇవ్వొద్దన్న ఈసీ ఆదేశాలను

## సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ కొట్టేసిన హైకోర్టు



అమరావతి: వలంటీర్ల ద్వారా పింఛన్ల పంపిణీని నిలువరిస్తూ ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది. వలంటీర్లు వ్యవస్థ లేని ఇతర రాష్ట్రాల్లో కూడా పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు కదా అని ప్రశ్నించింది. వలంటీర్లపై వచ్చిన ఫిర్యాదులు పరిగణలోకి తీసుకొని ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకొంది. ఈసీఐ ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్ళలేని వారికి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు ఇంటి వద్దకు వెళ్ళి అందజేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చింది. సజావుగా పెన్షన్ల పంపిణీకి ఈసీఐ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్న నేపథ్యంలో పిల్‌ను కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. వలంటీర్లతో సామాజిక పింఛన్లు పంపిణీ చేయించొద్దని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఎన్నికల విధుల నుంచి వలంటీర్లను దూరంగా ఉంచాలని మరోసారి స్పష్టం చేసింది. వలంటీర్ల ద్వారా లబ్ధిదారులకు ఎటువంటి పథకాలు, పింఛన్, నగదు పంపిణీ చేయకూడదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# మానవత్వం లేని జగన్‌రెడ్డి

- రాజకీయ లబ్ధి కోసం మండుటెండల్లో వద్ధులను ఇబ్బంది పెడతారా
- పింఛన్లపై వైసీపీ నేతల విషప్రచారం
- గత ప్రభుత్వంలో వాలంటీరు వ్యవస్థ లేకపోయినా అందరికీ పింఛన్ అందింది
- మాజీమంత్రి దేవినేని ధ్వజం

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలు పరమావధిగా కనీస మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవ్వాతాతలను పింఛన్ల కోసం మండుటెండల్లో సచివాలయాలకు రమ్మని చెప్పటం దుర్మార్గమన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ యంత్రాంగం తప్పుడు విధానాల వల్ల 56లక్షల పింఛన్ దారులు రోడ్డున పడ్డారు. వృద్ధులను కనికరం లేకుండా పింఛన్ల కోసం సచివాలయాలకు రావాలని చెప్పడం దారుణం. వైసీపీ ప్రభుత్వానికి లబ్ధి చేయాలనే కుట్రతో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు సీఎస్ జవహర్ రెడ్డి, సెర్ప్ సీఈఓ మురళీధర్‌రెడ్డి, సీఎం పేషీ కీలక అధికారి ధనుంజయరెడ్డి కలిసి ఇంతటి దారుణానికి పాల్పడ్డారు. ముఖ్యమంత్రి కనుసన్నల్లో కొంతమంది అధికారులు పింఛన్ దారులను మండుటెండల్లో నిలబెట్టి స్వార్ధపూరిత కుట్రతో ఆలోచిస్తున్నారు. గత ప్రభుత్వంలో కొద్దిపాటి సంఖ్యలో విలేజ్ సెక్రటరీలు ఉన్నప్పుడే అందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకున్నాం. మరి ఈ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 15 వేల సచివాలయాలు, 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ఉన్నారు. వీళ్ల ద్వారా పింఛన్లు అందించడం సాధ్యమేనని జిల్లా కలెక్టర్లు కూడా చెప్పారు. కానీ మురళీధర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి ఈ కుట్రలో కీలక పాత్ర వహించి కలెక్టర్లు చెప్పిన సమాచారాన్ని పక్కదోవ పట్టించారు. ఈ కుట్రలో భాగంగానే వృద్ధులను మండుటెండలో సచివాలయాలకు రమ్మనడం జగన్‌రెడ్డి నియంత పోకడలకు నిదర్శనం. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి ఏకపక్షంగా వ్యవహరించడం దుర్మార్గం. ఏసీ గదుల్లో కూర్చుని 34 లక్షల మంది వృద్ధులను పింఛన్ల కోసం సచివాలయాలకు రావాలని చెప్పిన జగన్ రెడ్డికి మానవత్వం ఉందా? రాబోయే ఎన్నికల్లో ఓట్లు దండుకోవడం కోసం కక్ష పూరితమైన కుట్రలకు వైసీపీ ప్రభుత్వం పాల్పడుతోందని దేవినేని ధ్వజమెత్తారు.



### ప్రజలు అర్థం చేసుకోవాలి

వ్యవసాయ అనుబంధ రంగాల్లో 14,232 మంది ఉద్యోగులు ఉన్నారు. వీళ్ల ద్వారా పింఛన్లు పంపిణీ చేయవచ్చు. గత ప్రభుత్వంలో వాలంటీరు వ్యవస్థ లేకపోయినా అందరికీ పింఛన్ అందింది. గత ప్రభుత్వంలో ముందు పింఛన్ దారులకు డబ్బులు అందిచిన తర్వాతే ఉద్యోగులకు, మిగతా వారికి అందించేవారు. కానీ, ఈ ప్రభుత్వంలో ఉన్న డబ్బులన్నీ సొంత మనుషులైన కాంట్రాక్టర్లకు, వైసీపీకి అనుకూలంగా పనిచేసిన వారికి, పంచేశారు. అస్మదీయులకు జగన్‌రెడ్డి ఖజానా దోచిపెట్టడం వల్లనే పింఛన్ దారులకు డబ్బులు పంచడానికి నిధులు లేవు. 3 తారీఖు వచ్చినా సచివాలయ సిబ్బంది చేతికి డబ్బులు అందలేదంటే జగన్మోహన్ రెడ్డి ఎంత కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని దేవినేని అన్నారు. జగన్ రెడ్డి రాజకీయ లబ్ధి కోసం అమలు చేస్తున్న కుట్రలో భాగంగా 34 లక్షల మంది వృద్ధులు, 15 లక్షల మంది వితంతువులు సహా మొత్తం 56 లక్షల పింఛన్ దారులును సచివాలయాలకు రమ్మనడం దుర్మార్గమన్నారు.

### ఈసీ చర్యలు తీసుకోవాలి

వైసీపీ ప్రభుత్వ పెద్దలు చెప్పిందల్లా వెనుకాముందూ ఆలోచించకుండా చేసినందుకు 9 మంది అధికారులు బలయ్యారు. చట్టాలను అతిక్రమించి, వైసీపీ నేతలు చెప్పిన అడ్డగోలు పనులు చేసిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ఈసీ బదిలీ చేసి ఎన్నికల విధుల నుంచి తప్పించినా జగన్ రెడ్డికి చీమకుట్టినట్టు కూడా లేదు. మితిమీరిన స్వామి భక్తి ప్రదర్శిస్తున్న జగన్ భక్త అధికారులకూ ఇదే గతి పడుతుందనే విషయం గుర్తుంచుకోవాలి. వైసీపీ కార్యకర్తలు పింఛన్ల కోసం వృద్ధులను మంచాలపై సచివాలయాలకు మోసుకొస్తూ టీడీపీపై విషప్రచారం చేస్తున్నారు. వీరిపై ఈసీ చర్యలు తీసుకోవాలని దేవినేని డిమాండ్ చేశారు.

# సీఎస్‌ను విధుల నుండి తప్పించాలి

- పింఛన్ల జాప్యాన్ని చంద్రబాబుకు ఆపాదిస్తూ వైసీపీ నేతలు జోగి, పేర్ని దుష్ప్రచారం
- స్కూల్ పిల్లలతో జగన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం
- చర్యలు తీసుకోవాలని ఈసీకి ఎన్డీఏ కూటమి నేతల ఫిర్యాదు
- వివరాలు వెల్లడించిన టీడీపీ నేత వర్ల రామయ్య



అమరావతి(చైతన్యరథం):పింఛన్ల పంపిణీపై వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు, నీచరాజకీయాలు చేస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్ల పంపిణీ వ్యవహారం ఇంతలా అభాసుపాలు కావటానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) జవహర్‌రెడ్డి వైఖరే కారణమన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలను ఉల్లం ఘిస్తూ వైసీపీ కార్యకర్తలు మంచాలపై వృద్ధులను మోసుకుని పింఛన్ల కోసం సచివాలయాలకు తీసుకొస్తున్నా అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు. సీఎస్ పైనా, దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నేతల పైనా చర్యలు తీసుకోవాలంటూ ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి బుధవారం రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారికి వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. వర్ల రామయ్య వెంట బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బందారు వంశీ ఉన్నారు. అనంతరం వర్ల రామయ్య విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్నికల కమిషన్‌కు ఎన్నో ఫిర్యాదులు చేశామని, అయినా ఇంకా కొంతమంది అధికారులు, అధికార పార్టీ నాయకులు ఎన్నికల కోడ్ ఉల్లంఘన చర్యలకు పాల్పడుతున్నారన్నారు. సీఎస్ జవహర్‌రెడ్డి ఎల్లప్పుడూ జగన్ భజన చేస్తుంటాడు. పెన్షన్ పంపిణీ వ్యవహారంపై ప్రభుత్వం ఇంతలా అభాసుపాలు అవ్వడానికి సీఎస్ జవహర్ రెడ్డే కారణం. సీఎస్‌పై చర్యలు తీసుకోకపోతే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగదు. ఆయనను ఎన్నికల విధులకు దూరంగా పెట్టి, అప్రధాన్య పోస్ట్‌లో నియమించాలని కోరామన్నారు.

### పేర్ని ప్రేలాపనలు

వాలంటీర్ల చేత పెన్షన్‌లు పంపిణీ చేయించవద్దని చంద్రబాబు చెప్పలేదు. ఎన్నికల కమిషన్ చెప్పింది. కానీ మాజీమంత్రి పేర్ని నాని మాత్రం నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు. సస్పెండ్ అయిన వాలంటీర్లందరూ కలిసి పింఛనుదారులను తీసుకువెళ్ళి అల్లరి చేయండని బాహాటంగానే రెచ్చగొట్టేలా మాట్లాడాడు. ఆయనపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరాం. ఆయన మాట్లాడిన ఫోన్ సంభాషణలను సైతం ఈసీకి సమర్పించామని వర్ల తెలియజేశారు.

### సీఎంపై కేసు నమోదు చేయాలి

చిన్న పిల్లలు, ముఖ్యంగా 14 ఏళ్ళ లోపు పిల్లలు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనకూడదు. కానీ జగన్ రెడ్డి మాత్రం మదనపల్లె సభలో స్కూలు విద్యార్థులను కూర్చోబెట్టి ఫ్యాను గుర్తుకు ఓటు వేయండని 11 ఏళ్ళ బాలికతో చెప్పించాడు. ఇది బాలల హక్కులకు వ్యతిరేకం. ఇందుకు గాను ముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయాలి. అదే విధంగా కర్నూలు ఎస్పీ కౌన్సిలింగ్ పేరుతో టీడీపీ కార్యకర్తలను ట్రైనింగ్ స్కూలుకు తీసుకెళ్ళి రాత్రంతా చిత్రహింసలు పెట్టి కొట్టాడు. టీడీపీకి అనుకూలంగా ప్రచారంలో పాల్గొంటే తప్పుడు కేసుల్లో ఇరికించి ఎన్నికలలోపు అరెస్టు చేస్తామని బెదిరించారు. ఎందుకు కొట్టారని మా నాయకులు వెళ్ళి అడిగితే శాంతిభద్రతలంటూ కారణం చెప్పాడు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారికి ఏ గతి పట్టిందో చూసైనా ఈ ఎస్పీ బుద్ధి తెచ్చుకోవాలి. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కర్నూలు ఎస్పీపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరాం. చంద్రబాబు పింఛన్లను ఆపించాడని మంత్రి జోగి రమేష్ దుష్ప్రచారం చేస్తున్నాడు. ఇలా దుష్ప్రచారం చేయడం ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధం. అతను మాట్లాడిన వీడియో క్లిప్పింగ్‌లతో సహా ఈసీకి ఫిర్యాదు చేశాం. అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వర్ల డిమాండ్ చేశారు.

### చర్యలు తీసుకుంటామన్నారు

ప్రభుత్వ సలహాదారుడు చంద్రశేఖర్ రెడ్డే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించాడు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించాడని చంద్రశేఖర్‌రెడ్డిపై తుళ్ళూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. ఇక రాష్ట్ర బాగు కోసం ఆయన ఏమి సలహాలు ఇస్తాడో తెలియదు. ఇటువంటి అధికారులు ఉంటే ఎన్నికలు సజావుగా సాగవు. ఎన్నికల్లో పోటీకి ఇరు పార్టీలకు సమాన అవకాశాలు కల్పించేలా అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించేలా చూడాలని ఈసీని కోరాం. మా అభ్యర్థనలను విన్న అదనపు ఎన్నికల ప్రధానాధికారి సానుకూలంగా స్పందించారు. తప్పకుండా మా ఫిర్యాదులను పరీక్షించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వర్ల తెలియజేశారు.

## వైసీపీ డీఎన్‌ఏలోనే శవ రాజకీయం

**ఆ పార్టీది ఫేక్ బతుకని మండిపడ్డ లోకేష్**

అమరావతి (చైతన్యరథం): వైసీపీ బతుకే ఫేక్...ఆ పార్టీ డీఎన్ఏలోనే శవ రాజకీయం ఉందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. 2014 తండ్రి శవం, 2019 బాబాయ్ శవం, 2024 పెన్షనర్ శవం అని ఎక్స్‌లో ఎద్దేవా చేశారు. సహజంగా మరణించిన ఒక వృద్ధురాలి శవం ఇస్తే చంద్రబాబు గారి ఇంటికి వెళ్తాం అని డ్రామా ఆడిన జోగి రమేష్‌ని ఆమె బంధువులు బండ బూతులు తిట్టి పంపించారని ఎక్స్‌లో లోకేష్ పేర్కొన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం గంగూరులో బుధవారం వెంపటి వజ్రమ్మ అనే వృద్ధురాలు మృతి చెందింది. ఆమె పింఛన్ తీసుకోవడానికి వెళుతూ వడదెబ్బకు కుప్పకూలిపడిపోయింది. ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు మృతి




చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి జోగి రమేష్ శవ రాజకీయం చేసేందుకు అక్కడ వాలిపోయాడు.

బాధితురాలి మృతదేహంతో చంద్రబాబు నివాసానికి వెళదామని కుటుంబ సభ్యులను రెచ్చగొట్టేందుకు ప్రయత్నించాడు. అయితే దీనిపై బాధితురాలి బంధువులు తిరగబడ్డారు. చనిపోయిన బాధలో మేముంటే నీచ రాజకీయాలేంటి అంటూ జోగి రమేష్ పై మృతురాలి బంధువులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ల రాజకీయం కోసం వచ్చిన జోగి రమేష్ అక్కడి నుంచి వెళ్లిపోవాలని మండిపడ్డారు. ఇంటి మనిషి చనిపోయిన బాధలో ఉంటే రాజకీయం చేయటానికి వచ్చారా అంటూ అసహనం వక్తం చేశారు. దీంతో చేసేది లేక జోగి వెనుదిరిగారు. ఈ సంఘటనను లోకేష్ ఎక్స్‌లో ప్రస్తావించారు.

## సీఎం జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలి

- లీగల్ నోటీసులు పంపిన పురందేశ్వరి
- విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో తప్పుడు ఆరోపణలు చేశారని ఆగ్రహం

అమరావతి: విశాఖ పోర్టులో ఇటీవల పట్టుబడ్డ డ్రగ్స్ వ్యవహారంలో తనపై తప్పుడు ఆరోపణలు చేసినందుకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి లీగల్ నోటీసులు పంపించారు. విశాఖ డ్రగ్స్ వ్యవహారంలో సంధ్యా ఆక్వా కంపెనీకి, పురందేశ్వరి కుటుంబ సభ్యులకు సంబంధాలు ఉన్నాయని వైసీపీ నేతలు ఆరోపిస్తుండడం తెలిసిందే. ఈ ఆరోపణలను పురందేశ్వరి మొదటి నుంచి ఖండిస్తూనే ఉన్నారు. సాక్షి పేపర్లో గత నెల 22 నుంచి 24 వరకు వరుసగా మూడ్రోజుల పాటు తనపై అసత్య కథనాలు ప్రచురించారని పురందేశ్వరి ఆరోపించారు. సంధ్యా ఆక్వా కంపెనీలో తన కుటుంబ సభ్యులు భాగస్వాములుగా ఉన్నారని ఆ కథనాల్లో పేర్కొన్నారని, వాస్తవానికి ఆ కంపెనీకి, తన కుటుంబ సభ్యులకు సంబంధం లేదని స్పష్టం చేశారు.సంధ్యా ఆక్వాయాజమాన్యంతో తమకు ఎలాంటి బంధుత్వంలేదని తెలిపారు. సాక్షి పత్రిక ప్రచురణ సంస్థ జగతి పబ్లికేషన్స్ పరువునష్టం కింద రూ.20 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పురందేశ్వరి లీగల్ నోటీసులు పంపించారు. ఈ విషయం తెలిసి కూడా జగన్‌రెడ్డి ఇటీవల ప్రొద్దుటూరులో జరిగిన సభలో తిరిగి తనపై అవే ఆరోపణలు చేశారని పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి వారం రోజుల్లోగా బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఈ నెల 1న తనన్యాయవాది వీవీ సతీశ్ ద్వారా పంపించిన లీగల్ నోటీ సుల్లో పురందేశ్వరి డిమాండ్ చేశారు. లేని పక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తాజాగా, ఈ అంశంపై పురందేశ్వరి సోషల్ మీడియాలో స్పందించారు. డ్రగ్స్ కేసులో దోషులను, అసలు నిజాలను దాచి పెడుతున్న వైసీపీ నేతలు ప్రతిపక్షాల మీద నెట్టివేసే కుతంత్రాలు చేస్తున్నారని మండిపడ్డారు. సంధ్యా ఆక్వా కంపెనీతో, తనకు గానీ,తన కుటుంబానికి గానీ ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఎలాంటి మచ్చ లేని నా రాజకీయ జీవితంపై జగన్, అతని అనుచరులు జగతి పబ్లికేషన్స్ ద్వారా చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తూ న్యాయపరమైన పోరాటం చేస్తున్నానని పురందేశ్వరి వెల్లడించారు.

## డీజీపీ, ఇంటిలిజెన్స్ చీఫ్ నేతృత్వంలోనే ఫోన్ ట్యాపింగ్

- వారు పదవుల్లో ఉంటే ఎన్నికలు సక్రమంగా జరగవు
- ఆ ఇద్దరిపై చర్యలు తీసుకోవాలి
- ఈసీకి టీడీపీ నేత బుచ్చి రాంప్రసాద్ ఫిర్యాదు



అమరావతి(చైతన్యరథం): డీజీపీ, ఇంటిలిజెన్స్ చీఫ్ ఇద్దరూ ఆ పదవుల్లో ఉన్నంతకాలం ఎన్నికలు సక్రమంగా జరిగే పరిస్థితులు లేవని, తక్షణమే వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఈసీ అధికారులను కలిసి బుచ్చి రాంప్రసాధ్ ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిగిన మాదిరిగా మన రాష్ట్రంలో కూడా కొంతమంది ఎస్పీలను పెట్టుకొని ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతలు ఎవరితో మాట్లాడుతున్నారో, ఏం మాట్లాడుతున్నారో అన్ని కూడా డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, ఏడీజీ(ఇంటిలిజెన్స్) పీఎస్ఆర్ ఆంజనేయులు దొంగచాటుగా వింటున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ చేసి విదేశాలకు పారిపోయిన అధికారులకు పట్టిన పరిస్థితే రాష్ట్రంలోని అధికారులకు కూడా పట్టబోతుంది.

ప్రధానమంత్రి హాజరైన సభలో జరిగిన అంతరాయాలకు డీజీపీ, ఏడీజీ(ఇంటిలిజెన్స్)లే బాధ్యులు. దేశంలో ఎన్నడూ జరగని విధంగా ప్రధాని ప్రసంగిస్తుంటే 11 నిమిషాలు కరెంటు పోయింది. ఇదంతా డీజీపీ, ఏడీజీ(ఇంటిలిజెన్స్) ఆధ్వర్యంలో జరిగినవే. ప్రధానమంత్రి పర్యటనకు ఎటువంటి ఆటంకాలు రాకుండా చూడాల్సిన డీజీపీ, ఏడీజీ(ఇంటిలిజెన్స్) వారి విధులు సక్రమంగా నిర్వహించడంలో విఫలమయ్యారు. ఇంటిలిజెన్స్ ఎస్పీలు బాపూజి, ఏసుబాబు అనే ఇద్దరు ఐపీఎస్ అధికారులను పెట్టుకొని ప్రతిపక్ష నేతలందరి ఫోన్‌లు ట్యాపింగ్ చేస్తున్నారు. రేపు అధికారం మారబోతుంది. అధికారంలోకి రాగానే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరుగుతుంది. లుకౌట్ నోటీసులు జారీ చేసే ప్రస్తుత అధికారుల మీదనే రేపు లుకౌట్ నోటీసులు జారీ అవుతాయని బుచ్చి రాంప్రసాద్ హెచ్చరించారు.

చైతన్యరథం

# కుట్రపూరితంగానే పింఛన్ల జాప్యం

- ఇళ్లవద్దే ఇచ్చే అవకాశం ఉన్నా కాదని వృద్ధులకు ద్రోహం
- జగన్ కుట్రకు బాధితులుగా అవ్వాతాతలు
- మద్యం షాపుల వద్ద టీచర్లు, వీఆర్వోలను పెట్టినపుడు.. పెన్షన్లు వారితో ఇవ్వలేరా?
- కావాలనే పెన్షన్లు జాప్యం చేసి టీడీపీపై నిందలు
- ఖజానా మొత్తాన్ని సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టడమే పెన్షన్ల జాప్యానికి కారణం
- ఇళ్ల వద్ద ఇచ్చేందుకు సిద్ధమని కలెక్టర్లు చెప్పినా జవహర్‌రెడ్డి, మురళీధర్ రెడ్డి మోకాలడ్డారు
- జగన్‌రెడ్డి చేసే గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మబోరు
- ధ్వజమెత్తిన టీడీపీ నేతలు దువ్వారపు రామారావు, వేమూరి ఆనందసూర్య





అమరావతి (చైతన్యరథం): జే బ్రాండ్ మద్యం అమ్మకాల కోసం మద్యం షాపుల వద్ద టీచర్లు, వీఆర్వోలను నిలబెట్టిన జగన్‌రెడ్డి.. వారి ద్వారా పెన్షన్ పంపిణీకి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ శాసన మండలి సభ్యులు దువ్వారపు రామారావు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య డిమాండ్‌చేశారు. పెన్షన్ల పంపిణీ విషయంలో జగన్‌రెడ్డి చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

### జగన్‌రెడ్డి కుట్రలో భాగమే

ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ.. గత ఎన్నికల ముందు కోడికత్తి దాడి, వివేకా హత్య కేసు, పింక్ డైమండ్ లాంటి ఎన్నో విషయాల్లో జగన్ రెడ్డి నీతిమాలిన రాజకీయాలు చేశారని ధ్వజమెత్తారు. ఇప్పుడు పెన్షన్ల విషయంలో అధికారుల్ని అడ్డం పెట్టుకుని కుట్రలు చేస్తున్నారు. ఒకటో తేదీన ఇవ్వాల్సిన పెన్షన్ల సొమ్మును అస్మదీయులకు దారబోశారు. మార్చి 16-30 తేదీల మధ్య రూ.13వేల కోట్లు సొంత కాంట్రాక్టర్లకు చెల్లించి ఖజానా ఖాళీ చేశారు. పెన్షన్లకు డబ్బులు లేకుండా చేసి ఆ నెపాన్ని తెలుగుదేశం పార్టీ పైకి నెడుతున్నారు. రెండు రోజుల క్రితం కలెక్టర్లతో సీఎస్ నిర్వహించిన సమీక్షలో.. అందరు కలెక్టర్లూ ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీకి సిద్ధమని చెప్పారు. అయినా సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డి,సీఎస్ జవహర్‌రెడ్డి ఉద్దేశ్య పూర్వకంగా ఇళ్లవద్ద ఇవ్వలేమని ఆదేశాలివ్వడం జగన్ రెడ్డి కుట్రలో భాగమే. ప్రభుత్వ ఖజానా మొత్తాన్ని ఊడ్చేసి,ఎన్నికలకు ముందు గోబెల్స్ ప్రచారానికి తెరలేపారు. ఎన్నికల విధుల నుండి వాలంటీర్లను ఎన్నికల సంఘం తప్పిస్తే..సచివాలయ సిబ్బంది, సెర్ప్ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్యేలతో పంపిణీకి ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలి. తెలుగుదేశం పార్టీపై నెపం నెట్టడమే లక్ష్యంగా పెన్షన్లు ఆపారు. గతంలో ఒకసారి ప్రజలు మిమ్మల్ని నమ్మారు.ఇప్పుడు మరోసారి నమ్మేందుకు సిద్ధంగా లేరు. కోడికత్తి, వివేకా హత్య లాంటి కేసుల్లో ఏం చేశారో ప్రజలంతా చూశారు. పెన్షన్ దారుల్ని ఎండలో అవస్థలకు గురి చేసిన జగన్ రెడ్డికి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు. చంద్రబాబు ఐదేళ్లలో పింఛన్ మొత్తాన్ని రూ.1800 పెంచితే, జగన్ రెడ్డి ఐదేళ్లలో పెంచింది రూ.1000 మాత్రమే. పింఛన్ అనేపదానికి సార్థకత కల్పించింది తెలుగు దేశంపార్టీ మాత్రమే. అప్పుడున్న బడ్జెట్ ఎంత.? ఇప్పుడున్న బడ్జెట్ ఎంత? అంత తక్కువ బడ్జెట్లోనూ ఐదేళ్లలో రూ1800పెంచితే, రూ.12 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్నప్పటికీ పెంచింది రూ.1000 మాత్రమే. మరోవైపు చంద్రబాబు ధరలు పెంచలేదు, పన్నుల భారం మోపలేదు. కానీ నేడు ధరల బాదుడు, పన్నుల వాత, ఛార్జీల మోతతో ప్రజల నడ్డి విరిచారు. చివరికి చెత్త పన్ను అంటూ ప్రజల్ని పీల్చి పిప్పి చేశారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. విడతల వారీగా పెన్షన్లు పెంపు హామీకి కూడా తిలోదకాలిచ్చి ఒక్కో లబ్ధిదారుడికి రూ.31,500 ఎగ్గొట్టారు. ప్రభుత్వ సిబ్బందితో ఒక్క రోజులో ఇళ్ల వద్దే అందించే అవకాశం ఉన్నప్పటికీ రాజకీయ కుట్రతో ఇవ్వకుండా దగా చేస్తున్నారు. తక్షణమే పెన్షన్లు ఇళ్ల వద్ద అందించాల్సిందిగా దువ్వారపు డిమాండ్ చేశారు.

### కావాలనే వృద్ధులకు అవస్థలు

బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీఛైర్మన్ వేమూరి ఆనంద సూర్య మాట్లాడుతూ పింఛన్లు ఆలస్యంచేయడం ద్వారా వృద్ధులను అవస్థలకు గురిచేసి, ఆ నెపాన్ని తెలుగు దేశం పార్టీ పైకి నెట్టాలని జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. రూ.200 ఉన్న పెన్షన్ చంద్రబాబు రూ.2000 చేశారు. కానీ రూ.3000 చేస్తానని చెప్పిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పెంచింది కేవలం రూ.1000 మాత్రమే. చంద్రబాబుపై నెపం నెట్టాలనుకునే జగన్‌రెడ్డి పప్పులు ప్రజల వద్ద ఉడకవన్నారు. వాలంటీర్లంతా వైసీపీ కార్యకర్తలేనని ఇదివరకే జగన్ రెడ్డి సహా వైసీపీ నేతలంతా పలుమార్లు చెప్పారు. అందుకే ఎన్నికల కమిషన్ వారిని నేరుగా నగదు పంచే కార్యక్రమాలకు దూరంగా ఉంచింది. ఇప్పుడు వాలంటీర్లు దూరం కావడంతో.. కుట్రపూరితంగా పెన్షన్ దారుల్ని రోడ్డున నిలబెట్టారు. వాలంటీర్లు లేకపోతే.. సెర్ప్, మెప్మా, వీఆర్వోలు, వీఆర్యేలు అందుబాటులో ఉన్నారు కదా. వారితో పంపిణీకి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఇంటివద్ద పింఛన్ అందకుండా చేసిన విధానం, కుట్రను ప్రజలు గుర్తించారు. పింఛన్లు సకాలంలో ఇవ్వలేని అసమర్థతను ప్రతిపక్షాలపైకి నెట్టేస్తున్న విధానాన్ని ప్రజలు గుర్తించారు. జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను ప్రజలంతా గ్రహించారు. వృద్ధులు కడుపు నింపుకోవడానికి, మందులు కొనుక్కోవడానికి ఉపయోగపడే పెన్షన్ సొమ్ముల్ని సొంత కాంట్రాక్టర్లకు దోచిపెట్టి పేదల గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదు. బుధవారం సచివాలయాల్లో పెన్షన్లు పంపిణీ చేస్తామని అధికారులు ప్రకటించినా, సాయంత్రం వరకు సచివాలయ సిబ్బందిని ఉద్దేశ్యపూర్వకంగా రాకుండా చేసి వృద్ధుల్ని అవస్థలపాలు చేశారు. ప్రజల్ని ఈ రకంగా బాధ పెట్టి రాజకీయం చేయడానికి జగన్ రెడ్డి సిగ్గుపడాలి. వృద్ధులు, దివ్యాంగుల ఉసురు పోసుకునే జగన్‌ను పాతాళంలోకి తొక్కి పెడతాం. తక్షణమే ఇళ్ల వద్దనే పెన్షన్లు అందించాలి. జగన్‌రెడ్డి రాజకీయ కుట్రను తెలుగుదేశంపార్టీపైకి నెట్టే ప్రయత్నాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని ఆనంద సూర్య అన్నారు.

---

## మద్యం షాపులు, థియేటర్ల వద్ద డ్యూటీలు వేస్తారు పింఛన్లు ఇచ్చేందుకు సిబ్బంది లేరా

**- ప్రభుత్వానికి పవన్ సూటిప్రశ్న**



అమరావతి: పింఛన్లు తీసుకోవాల్సిన వృద్ధులు, దివ్యాంగులకు తోడుగా ఉండాలని జనసేన నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. "మీ వాహనాలపై జాగ్రత్తగా కార్యాలయానికి తీసుకెళ్లి పింఛను ఇప్పించి.. తిరిగి ఇంటి వద్ద దించండి. సామాజిక బాధ్యతగా తీసుకొని సాయం చేయాలి. జనసేన శ్రేణులతో పాటు కూటమిలో భాగమైన టీడీపీ,భాజపా నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు.

ఏపీ సీఎస్ గారూ.. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఇళ్ల వద్దే పింఛను అందించడానికి ఉన్న ఇబ్బంది ఏంటి. నా సినిమా రిలీజ్ అయితే థియేటర్ల దగ్గర రెవెన్యూ ఉద్యోగులకు డ్యూటీలు వేస్తారు.. తహసీల్దార్ ఫోన్ నంబరు ఇస్తారు. కరోనా కాలంలో మద్యం దుకాణాల వద్ద ఉద్యోగులకు డ్యూటీలు వేసిన చరిత్ర రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కానీ పింఛన్లు ఇవ్వడానికి ఉద్యోగులు లేరా? గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, గ్రామ రెవెన్యూ యంత్రాంగం ద్వారా పింఛన్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దే ఇవ్వొచ్చు. వైకాపా నాయకుల డ్రామాలకీ, దుష్ప్రచారానికి ప్రభుత్వ నిర్ణయాలు బలం చేకూరుస్తున్నాయని ట్వీట్ చేశారు. గతంలో సినిమా థియేటర్స్ వద్ద రెవెన్యూ అధికారులకు విధులు అప్పగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల కాపీని పవన్ పోస్టు చేశారు.

## మూడు రాజధానుల శిబిరం మూత

**లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన నిర్వాహకులు**

అమరావతి: వైసీపీ పెద్దల అండతో అమరావతిలో మూడు రాజధానుల శిబిరం నడుపుతున్న నిర్వాహకులు టీడీపీలో చేరారు. 3 రాజధానుల శిబిరం ఎత్తేసిన వైసీపీ నేతలు...టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. నాలుగేళ్లుగా మందడం సీడ్ యాక్సిస్ రోడ్డు వద్ద 3 రాజధానుల శిబిరం నిర్వహిస్తున్న వైకాపా అనుబంధ బహుజన పరిరక్షణ సమితి నేతలు కేశినేని చిన్ని ఆధ్వర్యంలో లోకేష్‌ను కలిసి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.

మూడు రాజధానులు, వికేంద్రీకరణ వల్ల లాభం జరుగుతుందని నమ్మి మోసపోయామని బహుజన పరిరక్షణ సమితి అధ్యక్షుడు మాదిగాని గురునాథం అన్నారు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తూ వైకాపా ప్రభుత్వం గత నాలుగేళ్లుగా తమను నమ్మించే యత్నం చేసిందని విమర్శించారు. అభివృద్ధి, వికేంద్రీకరణ తెలుగుదేశం కూటమితోనే సాధ్యమని ఆలస్యంగా గ్రహించామన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బహుజనుల్ని ఏకం చేసి తెలుగుదేశం కూటమి గెలుపుకోసం కృషి చేస్తామన్నారు. వైకాపా ఎన్టీఆర్ జిల్లా డాక్టర్ సెల్ మాజీ అధ్యక్షుడు సంకే విశ్వనాథ్, యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు అప్పికట్ల జవహర్, తది తరులు టీడీపీలో చేరిన వారిలో ఉన్నారు.

## వివేకా హత్య వెనుక అంతఃపుర రహస్యం ఏమిటో

**- షర్మిల ఆరోపణల్లో వాస్తవం ఉందన్న బీటెక్ రవి**



కడప: మాజీమంత్రి వైఎస్ వివేకా హత్యపై పీసీసీ అధ్యక్షురాలు షర్మిల చేసిన ఆరోపణల్లో వాస్తవం ఉందని టీడీపీ నాయకుడు, పులివెందుల అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటిస్తూ వివేకా హత్యపై మంగళవారం షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగనన్న వివేకా హంతకులను వెంటేసుకుని తిరుగుతున్నారని, అవినాష్ వంటి వ్యక్తులను మళ్లీ చట్టసభలోకి అడుగుపెట్టనివ్వకూడదని అన్నారు. అవినాష్‌ను ఓడించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. తనను కడప ఎంపీగా పోటీ చేయించాలని చిన్నాన్న భావించారని షర్మిల నిన్న వెల్లడించారు. షర్మిల వ్యాఖ్యలపై పులివెందుల టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి స్పందించారు. వివేకా హత్యపై షర్మిల చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం ఉందన్నారు. వివేకా హత్యపై సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు సాక్షి దినపత్రిక పలు ఆరోపణలు చేసిందని, వివేకాను చంపడం వెనుక కారణం ఏంటి, ఎవరికి లాభం అంటూ సజ్జల వ్యాఖ్యానించారని వివరించారు. వివేకా హత్య గురించి షర్మిల కుండబద్దలు కొట్టారని రవి వివరించారు. కడప ఎంపీగా షర్మిల పోటీ చేస్తుందని జగన్‌కు వివేకా చెప్పారు... ఆ తర్వాత అంతఃపుర రహస్యం ఏం జరిగిందో కానీ వివేకా హతులయ్యారని బీటెక్ రవి వివరించారు. కడప బరిలో పోటీకి షర్మిల ఒప్పుకున్నాక వివేకా హత్యకు కుట్ర జరిగింది అని ఆరోపించారు. అవినాష్‌రెడ్డికి సిగ్గుంటే ఎంపీ బరి నుంచి తప్పుకోవాలని అన్నారు. వివేకాను హత్య చేసిన వ్యక్తిని షర్మిలపై పోటీకి పెట్టారని విమర్శించారు. వైసీపీ రక్తపు మరకల మధ్య పుట్టిన పార్టీ... వివేకా హంతకులు జగన్ చుట్టే తిరుగుతున్నారని బీటెక్ రవి వ్యాఖ్యానించారు.

## టూకీగా..

### వైసీపీకి మరో షాక్

**కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి రాజీనామా**

శ్రీకాకుళం: ఎన్నికలకు ముందు వైసీపీకి మరో షాక్ తగిలింది. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర ప్రాంత నాయకురాలు కిల్లి కృపారాణి వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. 2019 ఎన్నికలకు ముందు కృపారాణి వైసీపీలో చేరారు. ఎంపీ టికెట్ ఆశించి వైసీపీలో చేరిన ఆమెకు అప్పుడు నిరాశ ఎదురయింది. 2024లో అయినా టికెట్ వస్తుందనే అశాభావంతో ఉన్న ఆమెకు ఈసారి కూడా టికెట్ దక్కలేదు. ఆమెకు జగన్ టికెట్ కేటాయించలేదు. దీంతో ఆమె తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా కిల్లి కృపారాణి మాట్లాడుతూ... తనకు కేబినెట్ స్థాయి పదవి ఇస్తానని చెప్పి జగన్ మోసం చేశారని విమర్శించారు. తనకు పార్టీలో కనీస గౌరవం కూడా దక్కలేదని చెప్పారు. పదవుల కంటే తనకు వ్యక్తిగత గౌరవమే ముఖ్యమని అన్నారు. తనకు గౌరవం ఎక్కడుంటే అక్కడకు వెళ్తానని చెప్పారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

### గజపతినగరం వైసీపీలో భారీ కుదుపు

**2 వేల మంది టీడీపీలో చేరిక**

విజయనగరం: విజయనగరం జిల్లా గజపతినగరంలో వైసీపీకి భారీ దెబ్బ తగిలింది. గజపతినగరం మాజీ ఎంపీపీ, మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీధర్ టీడీపీలో చేరారు. ఆయనతో పాటు 2 వేల మంది వైసీపీ శ్రేణులు టీడీపీలోకి వచ్చారు. ఒక్క సారిగా 2వేల మంది వైసీపీ నుంచి టీడీపీలో చేరడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే అప్పల నరసయ్య అయోమయంలో పడ్డారు.

### అధికార పార్టీ సేవలో టీటీడీ ఈవో

**ఈసీకి బీజేపీ నేత ఫిర్యాదు**

తిరుపతి: టీటీడీ ఈవో ధర్మారెడ్డిపై అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలు చేస్తున్నారంటూ బీజేపీ అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. ఈవోపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. తిరుమలలో ఉండి స్వామి వారికి సేవలు చేయాల్సిన టీటీడీ ఈవో అధికార పార్టీ సేవలో తరిస్తున్నారని మండిపడ్డారు. ఆయనపైన పూర్తి సాక్ష్యాధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఐఏఎస్ స్థాయి అధికారి టీటీడీ ఈవోగా ఉండాలన్నారు. నియమ, నిబంధనలు సడలించి తిరుమలలో జేఈవోను నియమించకుండా, అధికారాలన్నీ ఒకే వ్యక్తి చేతిలో పెట్టి తిరుమల దర్శనాల ద్వారా ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అనేక నియోజకవర్గాల ఇన్‌చార్జీలకు సుపథం, బ్రేక్ దర్శనాలు కేటాయించి దర్శనాలతో ఓట్లు లబ్ధిగా పొందుతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో అంగబలం, అర్థబలం సమకూర్చడానికే ఈ అధికారిని కొనసాగిస్తున్నారన్నారు. అధికార దుర్వినియోగం చేసి, అనధికారికంగా ఓ పీఏను పెట్టుకుని దర్శనాలు చేయించి బెంగళూరు, ముంబాయి, తదితర నగరాలకు చెందిన వారి నుంచి ఎక్కడెక్కడ ఎంత డబ్బులు తీసుకున్నారో వివరాలు తన వద్ద ఉన్నాయని, త్వరలో బయటపెడతానని తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌కు సాక్ష్యాలతో ఫిర్యాదు చేశామని.. సానుకూలంగా చర్యలు ఉంటాయని భావిస్తున్నామని భానుప్రకాష్ రెడ్డి వెల్లడించారు.

# జగన్‌రెడ్డి హామీలు-ముఖ్యమంత్రి మోసాలు

## ప్రకాశం జిల్లాను నిండా ముంచేశాడు

- వంచన అధ్యాయంగా మిగిలిన జగన్ పాదయాత్ర
- మరో మోసం చేయడానికి జగన్‌రెడ్డి బస్సుయాత్ర
- అమలుకు నోచుకోని 85 శాతం గత హామీలు
- జిల్లాకు ఇచ్చిన 25 హామీల్లో 100% ఫెయిల్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 'మేమంతా సిద్ధం' పేరుతో సాగిస్తున్న బస్సు యాత్ర రేపు ప్రకాశం జిల్లాలోకి ప్రవేశించనుంది. ఈ జిల్లాలో ఒక రోజు పాటు బస్సు యాత్ర చేయనున్న జగన్‌రెడ్డి ఒంగోలు, చీరలలో పర్యటించనున్నారు. ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ యాత్రలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పలు అబద్దాలను వల్లెవేస్తూ ప్రజలను ఓట్లడుగుతున్నారు. ఈ సందర్భంగా గత ఎన్నికలకు ముందు నాటి ప్రతిపక్ష నాయకుడిగా జగన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు, అదేవిధంగా ప్రకాశం జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా మోసం చేసిన వైనాన్ని ఒక్కసారి గుర్తు చేసుకోవడం అవసరం.

### విశ్వసనీయత కోల్పోయిన జగన్‌రెడ్డి

2019 ఎన్నికలకు ముందు నవరత్నాలతో కూడిన తమ మేనిఫెస్టో లోను, పాదయాత్ర సందర్భంగా పలు ప్రాంతాల్లో ప్రజల స్థానిక అవసరాల నిమిత్తం జగన్ రెడ్డి మొత్తంగా 730 హామీలిచ్చారు. ఇందులో చెప్పిన మేరకు కేవలం 21 హామీలనే (మొత్తంలో 3శాతం) అమలు చేశారు. మరో 88 హామీలను (12శాతం) పాక్షికంగా అమలు చేశారు. మిగిలిన 621 హామీలను (85 శాతం) పూర్తిగా గాలికొదిలేశారు.

### స్థానిక హామీల అమలులో 97 శాతం వైఫల్యం

గత పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి 13 ఉమ్మడి జిల్లాల ప్రయోజనాల కోసం మొత్తం 480 హామీలిచ్చారు. అత్యంత దారుణంగా వీటిలో కేవలం 3 మాత్రమే (0.63 శాతం) అమలుకు నోచుకున్నాయి. మరో 9 (1.88 శాతం) పాక్షికంగా అమలుకాగా మిగిలిన 468 హామీలను (97.50 శాతం) జగన్‌రెడ్డి పూర్తిగా విస్మరించి తన మాటలకు ఎటువంటి విలువ ఉండదని తానే చెప్పుకున్నారు.

### ప్రకాశం జిల్లాను నిండా ముంచేశాడు

గత పాదయాత్రలో ప్రకాశం జిల్లాకు సంబంధించి జగన్‌రెడ్డి మొత్తం 25హామీలివ్వగా అందులో గత ఐదేళ్లలో ఒక్క హామీకూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదు. అంటే 100శాతం హామీలు అమలుకు నోచుకో లేదు. ప్రకాశం జిల్లాకు జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల్లో అమలు కాని హామీల వివరాలు:

1. పొగాకు బ్యారన్ల మూతపడకుండా యజమానులకు ఆర్థిక సహాయం చేస్తా.
2. రాళ్లపాడు ప్రాజెక్టును ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లో పూర్తి చేస్తా.
3. రామయపట్నం పోర్ట్ పూర్తి చేస్తా.
4. సోమశిల ప్రాజెక్ట్ ఉత్తర కాలువ ద్వారా నీళ్ల తరలించి కందుకూరును సస్యశ్యామలం చేస్తా.
5. పూసల కులస్తుల సమస్యలు పరిష్కరిస్తా.
6. కందుకూరులోని ఎడ్లూరుపాడుకు చెందిన 990 ఎకరాల భూ సమస్య పరిష్కరించి సాగు చేసుకుంటున్న వారికే హక్కులు కల్పిస్తా.
7. పశుపోషణకు రాయితీలు ఇస్తా.
8. రామతీర్థం ప్రాజెక్టును పూర్తి చేస్తా.
9. గుండ్లకమ్మ ప్రాజెక్టును పూర్తి చేస్తా.
10. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తా.
11. డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ పేరుతో వసూలు చేస్తున్న పన్ను రద్దు చేస్తా.
12. ఫ్లోరైడ్ నుండి కనిగిరికి విముక్తి కల్పిస్తాం
13. పొదిలిలోని పెద్ద చెరువుతోపాటు మూడు చెరువులను సమ్మర్ స్టోరేజీ ట్యాంకులుగా మార్చి సాగర్ నీటిని నింపి దాహార్తి తీర్చుతా.
14. మార్కాపురంకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిర్మించి త్రాగునీరు అందిస్తా.
15. కృష్ణా జలాలను పర్చూరుకు తీసుకువస్తా.
16. గ్రానైట్ కార్మికుల కోసం చీమకుర్తిలో ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మిస్తా.
17. ప్రకాశం జిల్లా నుండి కరువును తరిమికొడతా .
18. నాగార్జున సాగర్ ఆయకట్టు చివరి రైతాంగానికి మేలు జరిగేలా మొగిలిగుండాల రిజర్వాయర్ నిర్మిస్తా.
19. అద్దంకి భవనాసి రిజర్వాయర్ పూర్తి చేస్తా.
20. కనిగిరి వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తా.
21. గ్రానైట్ పాలిషింగ్ ఫ్యాక్టరీలకు రాయల్టీలో 40 శాతం సబ్సిడీ ఇస్తాం.
22. గ్రానైట్ పాలిషింగ్ ఫ్యాక్టరీలకు విద్యుత్ ఛార్జీలు యూనిట్‌కు రూ.7.35 నుండి రూ. 3.75కి తగ్గిస్తాం.
23. చీమకుర్తి గ్రానైట్ పరిశ్రమలను ఆదుకుంటా.
24. నాపరాయి పరిశ్రమను ఆదుకుంటా
25. గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌కు పంట కాలువలు తీయించి సాగునీరందిస్తా.

### ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారు?

పైనపేర్కొన్న ఏ ఒక్క హామీని కూడా ప్రకాశం జిల్లా ప్రజలకు అమలు చేయలేదు. రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన హామీలను కూడా జగన్‌రెడ్డి అమలు చేయలేదు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే సీపీఎస్‌ను రద్దు చేస్తానని ముఖ్యమంత్రి అయ్యాక.. తూచ్.. పొరపాటున ఆ హామీ ఇచ్చానని నాలుక మడతేశాడు. మద్యపానాన్ని నిషేధించిన తరువాతే ప్రజలనుంచి మరలా ఓట్లు అడుగుతానన్న జగన్‌రెడ్డి మాట తప్పి, మడమ తిప్పి తానే పెద్ద సారా వ్యాపారిగా మారి వేలాది కోట్లు గడించి ప్రజల జీవితాలతో చెలగాటమాడాడు. పింఛన్లు, విద్యా దీవెన, వసతి దీవెన, చేయూత, ఆసరా వంటి ఇతర పథకాల్లో పలు షరతులు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను భారీగా కుదించాడు. మరి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారని బస్సు యాత్ర సందర్భంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# ప్రలోభాల్లో పేర్ని లీలలు

- ఓటర్లకు నకిలీ ఇళ్లపట్టాలు
- అధికారుల విచారణ
- వీఆర్వో సస్పెన్షన్

మచిలీపట్నం: ఎన్నికల్లో అనుచిత లబ్ధి పొందడానికి మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని నేతృత్వంలో మచిలీపట్నం వైసీపీ నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారు. నకిలీ డాక్యుమెంట్లు, ఫోర్జరీ సంతకాలు, రెవెన్యూ రికార్డుల్లో కనిపించని సర్వే నంబర్లతో రూపొందించిన ఇళ్ల పట్టాలపై జగనన్న బొమ్మ ముద్రించి పంపిణీ చేసేస్తున్నారు. ఇలాంటివి కొన్ని ఇప్పటికే చెలామణిలో ఉండగా నగర పరిధిలో ఒకేసారి పెద్ద ఎత్తున పంపిణీ చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. దీని కోసం రహదారి మార్జిన్లు, చెరువు గట్లు, ప్రభుత్వ స్థలాలు, శ్మశానవాటికల స్థలాలపై దొంగ పొజిషన్ సర్టిఫికెట్లు, నకిలీ పట్టాలు సృష్టిస్తున్నారు. పోలింగ్ తేదీ నాటికి పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

### వీఆర్వో సస్పెన్షన్

పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందడంతో దొంగ ఇళ్ల పట్టాల పంపిణీపై జాయింట్ కలెక్టర్ విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో 11వ డివిజన్ వీఆర్వో శ్రీదేవిని అధికారులు సస్పెండ్ చేశారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి హద్దులు, సర్వే నంబరు లేకుండా పట్టాలు ఎవరు సిద్ధం చేశారన్న అంశంపై అధికారులు విచారణ చేస్తున్నారు. పట్టాలను రూపొందించడంలో వీఆర్ ఓ శ్రీదేవి పాత్ర ఉందని అధికారులు తేల్చారు. రాజకీయ పార్టీల ప్రొద్భలంతోనే వీటిని రూపొందించారని మచిలీపట్నం ఆర్డీవో ఎం. వాణి తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు వీఆర్వో శ్రీదేవిని సస్పెండ్ చేసినట్లు ఆర్డీవో తెలిపారు.



ప్రభుత్వ సీల్, తేదీ లేకుండా పంపిణీ చేసిన పట్టా



రెవెన్యూ రికార్డుల్లో లేని ఎస్ఎఫ్ సర్వే నంబరుతో ఇచ్చిన పట్టా

### అసలును మరిపిస్తూ...

అసలు వాటిని తలదన్నేలా ఈ నకిలీ పట్టాలను వైకాపా నాయకులు రూపొందించారు. వాటిల్లో సదరు భూమిని ఎస్ఎఫ్ (స్ట్రీట్‌ఫీల్డ్) సర్వే నంబరుగా చూపుతున్నారు. ఎస్ఎఫ్ సర్వే నంబర్లు రెవెన్యూ రికార్డుల్లో కనిపించవు. అధికారికంగా ఇచ్చే పట్టాల్లో స్థల వివరాలు, సరిహద్దులు, లేఅవుట్ నంబర్ తదితరాలు ఉండాలి. తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో వివరాలు నమోదు చేసిన అనంతరం ఎంపిక చేసిన లబ్ధిదారులకు అందజేయాలి. అధికార పార్టీ నాయకులు ఇస్తున్న వాటిల్లో ప్రభుత్వ సీల్, తేదీ, సంబంధిత సిబ్బంది సంతకాలు లేకుండా బదిలీపై వెళ్లిపోయిన తహసీల్దార్ సునీలా బాబు సంతకం ఒక్కటే కనిపిస్తోంది. ఆ సంతకం కూడా అసలైనదా లేదా ఫోర్జరీనా అనే విషయంపైనా సందేహాలు కలుగుతున్నాయి. కొన్ని పట్టాలపై ఉన్న తహసీల్దార్ సంతకం ఎవరిదో కూడా తెలియడం లేదు. సీఎం జగన్ చిత్రం ఉండటంతో సదరు లబ్ధిదారులు మాత్రం తమకు ఇంటి స్థలం దక్కిందని నమ్ముతున్నారు.

### 28 సంవత్సరాల శిరోముండనం కేసు విచారణ పూర్తి, 12న తీర్పు

విశాఖపట్నం: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం వెంకటాయపాలెంలో 1996 డిసెంబరు 29న జరిగిన శిరోముండనం కేసులో విచారణ బుధవారం పూర్తయింది. ఏప్రిల్ 12న తీర్పు వెలువరిస్తామని విశాఖ ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తెలిపారు. రామచంద్రపురం మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఈ కేసులో ప్రధాన నిందితుడు కాగా, మరో 8 మంది నిందితులు ఉన్నారు. ప్రధాన సాక్షి కోటి రాజు (58) ఇటీవల మృతిచెందారు. ఆయన అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రధాన బాధితుడు కోటి చిన రాజుకు ఆయన సోదరుడు. బాధితులు ఐదుగురిలో ఇద్దరు మరణించారు. గత ఏడాది బాధితుడు పువ్వల వెంకటరమణ మృతిచెందారు. 15మంది సాక్షుల్లో ఇద్దరు చనిపోయారు. శిరోముండనం కేసు నమోదై 28 సంవత్సరాలు కావడంతో దళితులు న్యాయం కోసం ఎదురు చూస్తున్నారు. 12న వెలువడే తీర్పుపై ఉత్కంఠ నెలకొంది.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### వేట మొదలైంది!?

[illegible]

## మాటకు మాట

ఐదేళ్ల పరిపాలన చూసి ఓటేస్తారా? చివరి రెండు నెలలు పింఛను చూసి ఓటేస్తారా: పేర్ని నాని





[illegible]

# జనం దృష్టిలో జగన్..
# దింపుడు కళ్లెం ఆశలు!

[illegible]

-జగన్ ప్రసంగాల తీరూ మారింది. 'నా అంతవాడు లేడు' అన్న ఊకదంపుడు ఉపన్యాసాల నుంచి.. 'నన్ను ఒంటరిని చేసి తోడేళ్ల మంద దాడి చేస్తోంది'అంటూ సానుభూతి ప్రసంగాలను వల్లెవేస్తున్నారు. 130సార్లు బటన్ నొక్కి మీ ఖాతాల్లో లక్షల కోట్లు జమ చేశానంటూ కోతలు కోస్తున్నా -జనం పట్టించుకున్న పాపాన పోవట్లేదు. జగన్ వరుసపెట్టి పథకాలను వల్లెవేస్తుంటే -గొంతులోకి దిగని గోరుముద్ద, అరకొర అమ్మఒడి, నాడు నేడు పేరిట రంగులు మాత్రమే మారిన బడుల స్థితి, బడుగు రైతులకు దక్కని భరోసా, నెలల తరబడి ఖాతాల్లో పడని సొమ్ములు, మూడోవారానికి పడిన ఉద్యోగుల జీతాలు, కరెంటు బిల్లుల షాకులు.. జనానికి ఇవే గుర్తొస్తున్నాయి. అధికారంలో ఉన్నన్నాళ్లు పీడించుకుతిన్న పాలకుల వెంట ఎవరు నడుస్తారు? అన్న ప్రశ్నలూ జనం నుంచి వినిపిస్తున్నాయి.

# వైసీపీ ఎన్ని డ్రామాలు ఆడినా గెలిచేది టీడీపీ కూటమే

**- మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల పరంపర**



పుట్టపర్తి (చైతన్యరథం): వైసీపీ ఎన్ని డ్రామాలు అడినా గెలిచేది టీడీపీ కూటమేనని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి టీడీపీ కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి వ్యాఖ్యానించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో రోజురోజుకు వైసీపీ నుంచి నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు పర్వం కొనసాగుతోందన్నారు. రఘునాథ్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... జగన్ రెడ్డి ప్రభుత్వం సామాజిక పెన్షన్లను సకాలంలో పంపిణీ చేయకుండా వృద్ధులు, వితంతు, వికలాంగులను ఇబ్బంది పెడుతూ వారి ఉసురు పోసుకుంటుందన్నారు. వాలంటీర్లు లేరనే సాకుతో టీడీపీపై వ్యతిరేకత తెచ్చేలా జగన్‌రెడ్డి ప్రభుత్వం భారీ కుట్రకు పాల్పడుతోందన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా టీడీపీ అధికారంలోకి రాగానే గ్రామాల్లో ఉన్న వాలంటీర్ల ద్వారా ప్రతినెలా ఒకటో తారీకునే రూ.4,000లు పెన్షన్ పేదలకు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు కూడా వాలంటీర్లకు వ్యతిరేకం కాదని, కేవలం వైసీపీ కండువా వేసుకొని తిరిగే వాలంటీర్లను పక్కన పెట్టాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని అన్నారు. చంద్రబాబుపై విషం చిమ్మెల వైసీపీ మీడియా వైసీపీ ముఖ్య నేతలు భూతద్దంలో చూపిస్తున్నారన్నారు. ఒకటో తారీఖునే అర్హులైన పేదలకు పింఛన్ వాలంటీర్లు లేకుండానే పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల్లో వైసీపీకి పుట్టగతులు లేకుండా ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.

హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బి.కే పార్థసారథి మాట్లాడుతూ... ఒక్క ఛాన్స్ ఉంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అప్పులు ఆంధ్రప్రదేశ్‌గా... ఒక్క రాజధాని కట్టలేని ఈ దద్దమ్మ మూడు రాజధానులు కడతాడంట అంటూ ఎద్దేవా చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా 85% హామీలను నెరవేర్చానంటూ చెప్పడం హాస్యాస్పదం కాదా? అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం పూర్తిగా చేసిన తర్వాతే ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వస్తానని చెప్పిన జగన్... మద్యపాన నిషేధంపై మాటతప్పి మడమ తిప్పాడని అన్నారు. ప్రజలు ఆలోచించి కూటమి అభ్యర్థులను బలపరిచి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధి పథం వైపు ముందడుగు వేయాలని కోరారు.

పుట్టపర్తి నియోజకవర్గ ఉమ్మడి టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... ఎక్కడ చూసినా తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో రోజు రోజుకు ఆదరణ పెరుగుతోందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని టీడీపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. తాను గెలిచిన వెంటనే నియోజకవర్గంలో ఉన్న సమస్యల్లో అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సాగునీరు త్రాగునీరు తీసుకురావాలన్నది నా లక్ష్యం అన్నారు. 193 చెరువులను నింపి రైతుల కష్టాల కన్నీళ్ల నుంచి వారిని రక్షించి అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో ఎంతోమంది నైపుణ్యం కలిగిన యువతీ యువకులు ఉన్నారని వారి కోసం పరిశ్రమలు ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామన్నారు. పెనుగొండ వద్ద ఉన్న కీయా వంటి పరిశ్రమలకు తోడుగా మరిన్ని పేరుగాంచిన కంపెనీలు ఏర్పాటు చేసేలా పనిచేస్తానని తెలిపారు.

జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం వల్ల రాష్ట్రంలో అనేక పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిపోయాయని గుర్తు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అధికారంలోకి వస్తే వెనుకబడిన ప్రాంతాలైన సత్యసాయి, అనంతపురం జిల్లాలో పేరుగాంచిన పరిశ్రమలు ఐటీ సెక్టర్లు ఏర్పాటు చేసేందుకు ఎంతోమంది పరిశ్రమవేత్తలు ఆసక్తి చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సైకో జగన్ ప్రభుత్వాన్ని పడగొట్టాలంటే ఉత్సాహం కలిగిన జనసేన యువ సైనికులు, దమ్మున్న బీజేపీ కార్యకర్తలందరూ నడుం బిగిస్తే కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

# సంక్షేమం పేరుతో లూటీ చేస్తున్న జగన్‌రెడ్డి

**సంపద సృష్టి అంటే ఎంటో జగన్‌కు తెలియదు - వైసీపీని వదిలించుకునేందుకు జనం సిద్ధంగా ఉన్నారు : వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదలను దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తోందని, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తుందని కోవూరు టీడీపీ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం కోవూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... సంక్షేమం పేరుతో వైసీపీ అధినేత ప్రజల్ని మోసం చేస్తున్నారని, రూ.10 ఇచ్చి మరోచేత్తో రూ.100 దోచుకుంటున్నారని అన్నారు. అప్పులు తెచ్చి సంక్షేమం చేయడం కాదని అభివృద్ధి చేసి ఆదాయం సృష్టించడం కూడా తెలియాలని అన్నారు. ఏపీ ప్రయోజనాల కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడ్డాయని, రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడటమే ఈ కూటమి ముఖ్య ఉద్దేశమన్నారు. రానున్నది టీడీపీ కూటమి ప్రభుత్వమేనని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి 160 సీట్లు గెలవబోతోందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు నెలజీతాల్లో జరుగుతున్న జాప్యం ఉండబోదన్నారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లు సకాలంలో చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకుంటోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మారుస్తామన్నారు. అధికారంలోకి వచ్చిన అయిదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలిచ్చి... నిరుద్యోగ రహిత రాష్ట్రంగా మార్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటోందని ప్రశాంతిరెడ్డి హామీ ఇచ్చారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు ఏటా రూ.15,000 చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏదాదికి రూ.20,000, దీపం పథకం ద్వారా ప్రతి గృహిణికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందచేస్తామన్నారు. 18 నుండి 59 సంవత్సరాల వయసున్న మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 15,000 ఇచ్చి ఆదుకుంటామని... అలాగే తమ ప్రభుత్వం మహిళలకు ఆర్ టి సి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీసీలకు రూ.4,000 పెన్షన్ ఇవ్వడమే కాకుండా సామాజిక పింఛన్లు రూ.4,000 పెంచుతామన్నారు. ఆంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు కోసం జగన్మోహన్ రెడ్డిపై టీడీపీ కూటమి చేస్తున్న పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపు నిచ్చారు.

# బొజ్జల సమక్షంలో వైసీపీ నుండి టీడీపీలోకి వలసలు



శ్రీకాళహస్తి చైతన్యరథం: శ్రీకాళహస్తి నియోజకవర్గం ఉరందూరు గ్రామంలో ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి అధ్వర్యంలో ఏర్పేడు మండలం, కందాడు గ్రామానికి చెందిన బి.సీ సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి బొడుగు మునిరాజ యాదవ్ చెల్లూరు సర్పంచ్ తేనెబండ్ల జనార్ధన్ వారి అనుచరులతో సుమారు 30 కుటుంబాలు బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ యాదవులకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు అని బీసీలకు వైసీపీ ప్రభుత్వం విధి విధానాలు నచ్చక తాము ఏర్పేడు మండల తెలుగు దేశం పార్టీ ఇంచార్జి పేరం దనంజయులు నాయుడు నాయకత్వంలో బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని వారు తెలిపారు సుదీర్ రెడ్డినీ ఎమ్మెల్యేగా గెలిపించే వరకు తాము రాత్రి, పగలు తేడా లేకుండా శ్రమిస్తామని వారు తెలియజేశారు.

# ప్రజా దీవెనలు టీడీపీ విజయానికి మెట్లు

**- ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా**

మదనపల్లె చైతన్యరథం: మదనపల్లె నియోజకవర్గ కూటమి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా(జహా)కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ముఖ్యంగా అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు. మదనపల్లె నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. దీంతో పార్టీ బలోపేతం అవుతోంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ, ప్రజా సంఘాల నాయకులను కలిసి మద్దతు కోరారు. జహా గెలుపుతో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రాబోతోందని ప్రజలు చెబుతున్నారు. ప్రజా దీవెనలు, ఆశీస్సులే తెలుగుదేశం పార్టీ విజయానికి మెట్లు అని షాజహాన్ బాషా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పార్టీ ముఖ్య నేతలను కలిసి మద్దతు కోరారు. నియోజకవర్గంలోని మదనపల్లె, రామ



సముద్రం, నిమ్మనపల్లె మండలాల్లో పర్యటించి ఓటర్లను అభ్యర్థించారు. సైకిల్ గుర్తుపై ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దీంతో మహిళలు మంగళ హారతులు పట్టి విజయ తిలకం దిద్దారు. అలాగే పూలమాల, దుశ్శాలువతో సత్కరించి నీరాజనాలు పలికారు.

# వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది

**- మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి**



చిత్తూరు చైతన్యరథం : వచ్చే ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడిపోతామని భయం వైకాపాకు పట్టుకుందని అందుకే పేదల పెన్షన్ల విషయంలోనూ నీచ రాజకీయాలకు ఒడిగడుతోందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, పేదలకు అందించే పెన్షన్ల విషయంలోను రాజకీయాలు చేస్తూ వైకాపా నాయకులు ప్రతిపక్షంపై నెపం నెట్టడం నీచ సంస్కృతికి అద్దం పడుతుందన్నారు. సాక్షాత్తు కలెక్టర్లు తమ కాన్ఫరెన్స్‌లోనే 3వ తేదీ రెండు గంటల దాకా అకౌంట్లో డబ్బులు రావని చెప్పినప్పటికీ వైసీపీ నాయకులు బుధవారం ఉదయం నుంచి వికలాంగులను సచివాలయం వద్దకు తీసుకొచ్చి ఇబ్బం దులకు గురి చేయడం దారుణమన్నారు. ఇలా వృద్ధులను వికలాంగులను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయాలా అని ఆయన ప్రశ్నించారు. వారి సొంత సాక్షి పేపర్‌లోనే మూడవ తేదీ పింఛన్ల పంపిణీ అని ప్రచురించి ఇప్పుడు ప్రతిపక్షాలపై దుష్ప్రచారం చేయడాన్ని ఆయన ఖండించారు.

## పాశింకి అడుగడుగునా జన నీరాజనం

*గూడూరు చైతన్యరథం: తిరుపతి జిల్లా చిల్లకూరు మండలంలో బూధనం, నెలబల్లి రెట్టపల్లి, ఓడూరు, పునపరివారిపాలెం గ్రామాలో బుధవారం గూడూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన స్థానికులు గుండాల లీలావతి, చిట్టేటి శ్రీనివాసులు, దాసరి శైలజ, అన్నంగి లీలా కుమార్, వెంకి తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఘనంగా స్వాగతం పలికారు.*



# ఐదేళ్లలో ధర్మవరాన్ని.. అధర్మవరంగా మార్చేశారు

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి పంచభూతాల్ని కబ్జా చేస్తున్నాడు**
**- రాక్షస కబంధహస్తాల నుంచి ధర్మవరాన్ని రక్షించుకుందాం**
**- ఒక బీసీ అభ్యర్థిని ధర్మవరంలో గెలిపించుకుందాం..**
**పరిటాల శ్రీరామ్ పిలుపు**



ధర్మవరం (చైతన్యరథం): శాంతి, అహింస కోరుకునే ధర్మవరాన్ని ఒక అధర్మవరంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి మార్చేశారని బిజెపి అభ్యర్థి సత్యకుమార్ అన్నారు. అనంతపురం నగరంలోని పరిటాల శ్రీరామ్ స్వగృహంలో ఆయన బిజెపి, టిడిపి నేతలతో సమావేశం అయ్యారు. నియోజకవర్గంలోని పలు అంశాల గురించి ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన తాను బిజెపి జాతీయ కార్యదర్శిగా మూడుసార్లు పనిచేశానని చెప్పారు. అలాగే వివిధ శాఖల ఓఎస్డిగా ఎంతో పాలన అనుభవం కూడా ఉందని అన్నారు. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో ధర్మవరం నుంచి పోటీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ధర్మవరం గురించి పూర్తిస్థాయిలో అవగాహన ఉందని చెప్పారు. పరిటాల శ్రీరామ్ ఇతర నాయకుల సహకారంతో ఇక్కడ కచ్చితంగా విజయం సాధిస్తానన్నారు. గడిచిన ఐదేళ్లలో ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి చేసిన అరాచకాలు అన్ని ఇన్ని కావన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక, మట్టి దోపిడీ చేస్తుంటే. . ఇక్కడ మాత్రం పంచభూతాలను కూడా దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక చెరువుని కబ్జా చేసి ఒక విలాసవంతమైన ఇల్లు నిర్మించుకొని రైతుల నోట్లో మట్టి కొట్టారని సత్యకుమార్ విమర్శలు చేశారు. ప్రతిదానికి ఒక ప్యాకేజీ నిర్ణయించి.. ఇక్కడ ప్రజలను పట్టిపీడిస్తున్న పాలకులను పారద్రోలుదామని ఆయన పిలుపునిచ్చారు. ధర్మవరాన్ని ఎలా అభివృద్ధి చేయాలన్నది ఒక దృక్పథంతో ఉన్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో తొలిసారి ఒక బీసీ అభ్యర్థి పోటీ చేయబోతున్నారని ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికీ అన్ని అంశాల గురించి ఆయన తెలుసుకున్నారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో అభివృద్ధి ఎలా చేయాలన్నది ఒకపక్కా ప్రణాళికతో ఆయన ఉన్నారని అన్నారు. ఒక జాతీయ నాయకుడు ధర్మవరం కి రావడం సంతోషంగా ఉందని.. సత్య కుమార్ ద్వారా ధర్మవరంలో అనేక సమస్యలు పరిష్కరించుకునే వీలు ఉందని అన్నారు. రేపటి రోజు ధర్మవరానికి సత్య కుమార్ తొలిసారి వస్తున్నారని ఈ పర్యటన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సమన్వయంతో పనిచేద్దాం... విజయాన్ని సాదిద్దాం

**- బీద రవిచంద్రయాదవ్ పిలుపు**



కోడుమూరు (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి లోక్ సభ, అసెంబ్లీ అభ్యర్థుల విజయానికి సమన్వయంతో పనిచేద్దామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ కోరారు. మంగళవారం కోడుమూరు నియోజకవర్గ గూడూరు మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి బొగ్గుల దస్తగిరితో పాటు నియోజకవర్గ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్, జిల్లా పార్టీ అధ్యక్షుడు బిటి నాయుడు, ఎంపీ అరవింద్ కుమార్, శ్రీనివాసమూర్తిలతో బీద రవిచంద్రయాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సందర్భంగా నియోజకవర్గ, మండల స్థాయిలో కార్యాలయాల ఏర్పాటుకై ప్రాంగణాలను ఎంపిక చేసేందుకు నేడు గూడూరు, కోడుమూరుకు రావడం జరిగిందన్నారు. గూడూరు కేంద్రంగా తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ కార్యాలయాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ప్రచార కార్యక్రమాలు వేగవంతం చేస్తామని, జిల్లా పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ పరిశీలకులు, పార్టీ పెద్దలు అందరూ కలిసి మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి సమన్వయ పరిచేవిధంగా దృష్టి సారించాలని కోరారు. ఏ రోజు, ఏ మండలంలో కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని అన్నారు. వివాదాలకు తావు ఇవ్వకుండా కుటుంబ సభ్యుల మధ్య ఏర్పడిన సమస్యలుగా భావించి వాటి పరిష్కారానికి అందరూ కలిసి బాధ్యత తీసుకోవాలని కోరారు.

# ఉరవకొండ నీటి సమస్యకు అధికార పార్టే కారణం

**నియోజకవర్గ ప్రజలకు విశ్వేశ్వర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి - టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ డిమాండ్**




ఉరవకొండ (చైతన్యరథం): ఉరవకొండ టీడీపీ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ 7వ రోజు పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక గుంతకల్ రోడ్డులోని నారాయణస్వామి ఆసుపత్రి నుంచి ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు కాలనీలో తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి దుస్థితికి ప్రస్తుత వైసీపీ నాయకులు అవగాహన లోపమేనన్నారు. రోజు మార్చి రోజు నీరు విడిచే వ్యవస్థ నుంచి పదిహేను రోజులకు ఒకసారైనా నీరు రాకపోవటానికి కారకులు మీరు కాదా అని ప్రశ్నించారు. అందుకు సమాధనం చెప్పమంటే చెప్పారు కానీ... ప్రతిదీ మేమే చేశామని అబద్దాలతో ప్రజలను మోసం చేయడం సిగ్గు అనిపించలేదా అని నిలదీశారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న 2004 నుంచి 2009 వరకు ఎన్నిసార్లు తాగునీటి సమస్యపై ప్రశ్నించినా స్పందించలేదని, జిల్లాలో తాను ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉండటంతో కక్షతో తాగునీటినికి సంభందించిన ఏ పథకం మంజూరు చేయలేదని ఇందుకు తాను బహిరంగ చర్చకు సిద్ధం అని పయ్యావుల కేశవ్ సవాల్ విసిరారు. రాజశేఖర్‌రెడ్డి మరణం తరువాత పీఏబిఆర్ నుంచి ఉరవకొండకు నీటిని పంపు చేసేందుకు పోరాడి ప్రత్యేక జి.ఓ నెంబర్ 29.03.2011 ద్వారా సాధించామని చెప్పారు. తమ ప్రభుత్వ హయంలోనే పీఏబీఆర్ నుండి ఉరవకొండకు నీటిని తరలించి.. ఉదిరిపి కొండ వద్ద ప్రత్యేక ట్యాంకును కూడా నిర్మించామని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు ఇచ్చినా వినియోగించడం చేయలేదని విమర్శించారు. 2009లో మరణించిన రాజశేఖర్ రెడ్డి 2011 ఎలా సంతకం పెట్టడో తెలియజేయాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికి సవాల్ చేశారు, ఇంతకాలం అబద్దాలతో నియోజకవర్గ ప్రజలను మోసం చేసినందుకు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే కాలంలో ప్రజలే విశ్వేశ్వర్ రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు.

# జగన్‌రెడ్డి ఏ ముఖం పెట్టుకుని మదనపల్లె వచ్చారు?

***పింఛన్ల పంపిణీపై వైసీపీ దిగజారుడు రాజకీయం సిగ్గుచేటు - మండిపడ్డ తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు***



చిత్తూరు (చైతన్యరథం): జగన్‌రెడ్డి ప్రతిపక్షం లో ఉండగా పాదయాత్రలో మదనపల్లెకి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మేమంతా సిద్ధం అంటూ నేడు ఏ మొహం పెట్టుకుని మదన పల్లెకు వచ్చారని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు నిలదీశారు. బుధవారం నాడు మదనపల్లెలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.... జగన్ ప్రతిపక్షంలో ఉండా పాదయాత్రలో మదనపల్లెకి అనేక హామీలిచ్చారు. కానీ ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీనైనా నేరవే ర్చారా? టమోటా ప్రాసెసింగ్ యూనిట్, కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేస్తామన్నారు ఆ హామీలు ఏమ య్యాయి? ఇప్పుడు మదనపల్లెకి వచ్చి జగన్ రెడ్డి కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. జగన్ రెడ్డి మాయమాటలు విని మరోసారి మోసపోవడానికి ఇక్కడి ప్రజలు అమాయకులు కాదు. సీఎం జగన్ రెడ్డి మదనపల్లె చుట్టూ మరో 10సార్లు ప్రదక్షిణ లు చేసినా వచ్చే ఎన్నికల్లో మదనపల్లెలో ఎగిరేది టీడీపీ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు.

**పింఛన్ల పంపిణీపై దిగజారుడు రాజకీయం**

పింఛన్ల పంపిణీపై వైసీపీ దిగజారుడు రాజకీయం సిగ్గుచేటన్నారు. జగన్ రెడ్డి తన స్వార్థం కోసం మండుటెండల్లో అవ్వా, తాతలను వేధిస్తున్నారు. ప్రభుత్వ ఖజానా మొత్తాన్ని ఊడ్చేసి, ఎన్నికలకు ముందు గోబెల్స్ ప్రచారానికి తెరలేపారు. ఎన్నికల విధుల నుండి వాలంటీర్లను ఎన్నికల సంఘం తప్పిస్తే.. సచివాలయ సిబ్బంది, సెర్ప్ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్యేలతో పంపిణీకి ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీపై నెపం నెట్టడమే లక్ష్యంగా పెన్షన్లు ఆపారు. ఒకసారి ప్రజలు మిమ్మల్ని నమ్మారు. ఇప్పుడు మరోసారి నమ్మేందుకు సిద్ధంగా లేరు. కోడికత్తి, వివేకా హత్య లాంటి కేసుల్లో ఏం చేశారో ప్రజలంతా చూశారు. పెన్షన్ దారుల్ని ఎండలో అవస్థలకు గురి చేసిన జగన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు. ఎన్ని చీఫ్ ట్రిక్స్ ప్లే చేసినా ఎన్నికల్లో జగన్ రెడ్డి అండ్ కో కి ఓటమి తప్పదని శ్రీరామ్ చినబాబు అన్నారు.

# ఓటమి భయంతో అప్పుడే ప్రలోభాలకు తెరలేపారు



**- రెండు కోట్ల రూపాయలతో చీరలు కొనుగోలు చేశారు**
**- వైసీపీ నాయకులు ఏది ఇచ్చినా తీసుకోండి.. ఓటు మాత్రం టీడీపీకి వేయండి**
**- ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత**

రాప్తాడు (చైతన్యరథం): ఓటమి భయంతో రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు అప్పుడే ప్రలోభాలకు తెరలేపారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె అనంతపురం రూరల్ మండల పరిధిలో మూడవ రోజు కూడా విస్తృతంగా పర్యటించారు. కొడిమి, ప్రజాచైతన్య కాలనీ, జ్యోతిబసు కాలనీ, ఆటో నగర్, దర్గా కొట్టాలు, తాటిచెర్ల, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆమెకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలను పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత మీరు నా దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. మరోవైపు 2014 నుంచి 2019 వరకు తాను మీ గ్రామాలకు కాలనీలకు ఎంత అభివృద్ధి, సంక్షేమం చేశానన్నది మీకే తెలుసన్నారు. కానీ ఓటు మాత్రం గత ఎన్నికల్లో ప్రకాష్ రెడ్డికి వేశారన్నారు. దాని వలన మీకు ఏం ప్రయోజనం జరిగిందో కూడా మీకు అర్థమవుతోందన్నారు. ఏ రోజు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా కేవలం ఎమ్మెల్యే సోదరులు వారి తండ్రి వ్యాపారాలు సెటిల్మెంట్లలో మునిగిపోయారన్నారు. ఎవరి వ్యాపారం వారిదేనని.. ప్రజల సమస్యలు మాత్రం గాలికి వదిలేశారన్నారు. భూదందాలు, ఇసుక, ఎర్రమట్టి మాఫియాతో చెలరేగిపోయారన్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో ఓటమి తప్పదన్న ఉద్దేశంతో అప్పుడే ప్రలోభాలకు తెరలేపారన్నారు. సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన చీరలు కొనుగోలు చేశారని.. వాటిని మీ ఇళ్ల వద్దకు తీసుకొస్తారని అన్నారు. ఎవరైనా చీరలు ఇచ్చేందుకు మీ ఇంటి వద్దకు వస్తే వాటిని తీసుకొని ఓటు మాత్రం సైకిల్ గుర్తుకే వేయాలని ఆమె సూచించారు. పింఛన్లు ఆపే మనస్తత్వం ఏ రోజు చంద్రబాబుకు లేదన్నారు. వాలంటీర్ల ద్వారా పింఛన్ల తో పాటు డబ్బు కూడా పంపిణీ చేసే అవకాశం ఉందన్న ఉద్దేశంతోనే ఎన్నికల కమిషన్ ఈ నిర్ణయం తీసుకుందన్నారు. అధికారులు వృద్ధులు వికలాంగుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పెన్షన్ దారులపై మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఈరోజు డబ్బుల విడుదల విషయంపై ఎందుకింత జాప్యం జరిగిందో సమాధానం చెప్పాలన్నారు.

***వైసీపీ నుంచి టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు***

రామగిరి, కనగానపల్లి, అనంతపురం రూరల్ మండలాల పరిధిలో వైసీపీ నుంచి టిడిపిలోకి వలసలు కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఆ పార్టీ నుంచి నాయకులు తెలుగుదేశం పార్టీలో వచ్చి చేరుతున్నారు. తాజాగా రామగిరి పంచాయతీ, కనగానపల్లి మండలం, కొండపల్లి మరియు అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీ జనవతారకం నగర్ కు చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. తన క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల సిద్దార్థ వేరు వేరుగా వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

# సమిష్టిగా కృషి చేయండి.. తెలుగుదేశాన్ని గెలిపించండి: వేమిరెడ్డి



- ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయం
- ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్
- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల బాబు యాదవ్



ఉదయగిరి చైతన్యరథం: సమిష్టిగా కృషిచేసి తెలుగుదేశాన్ని గెలిపించాలని నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఉదయగిరి మండల కేంద్రంలోని కళ్యాణ మండపం నందు సీతారాంపురం ఉదయగిరి మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసైనికులు బిజెపి నాయకులతో సమీక్ష సమావేశం పరిచయకార్యక్రమాన్ని ఉదయగిరి మండల కన్వీనర్ బయన్న సీతారాంపురం మండల కన్వీనర్ ప్రభాకర్ రాజులు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది కలయికతో కూడిన పార్టీలలో విభేదాలు సహజమని వాటిని పక్కన పెట్టి పార్టీ విజయానికి కష్టపడాలన్నారు. పార్టీలు వేరు వ్యక్తిగతం వేరు అని వ్యక్తిగతాన్ని పార్టీకి రుద్దవద్దని తెలిపారు. చిన్న చిన్న విభేదాలను పరిష్కరించుకునేందుకు ప్రతి మండలంలో ఐదు మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసుకొని వారి ద్వారా విభేదాల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే మేం కూడా రంగంలోకి దిగుతామన్నారు. తిరిగి వైసిపి అధికారంలోనికి వస్తే ప్రతి ఒక్కరం బాధ పడవలసి వస్తుందని తెలిపారు. కనుక కలిసికట్టుగా పనిచేసి తెలుగు దేశాన్ని గెలిపించి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నైన నన్ను ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసి వారి చేత కూడా సైకిల్ గుర్తుపై ఓటు వేయించి గెలిపించాలని ప్రార్థించారు.

కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని ఇందులో ఎలాంటి సందేహం వద్దని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. 1982 నుండి తెలుగుదేశం పార్టీలో పనిచేసిన ప్రతి సైనికుడిని నేను గుర్తించి వారికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. మీ కష్టం వల్లనే మేము ఇక్కడ ఉన్నామని మీరు లేకపోతే మేము లేమన్నారు. బూత్ కన్వీనర్లో కష్టపడి పని చేయాలన్నారు. నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. తెలుగుదేశం కార్యకర్తకి ఎలాంటి కష్టం వచ్చినా నేను అండగా ఉంటాను అన్నారు. కచ్చితంగా అత్యధిక మెజార్టీతో గెలవాలని గెలిస్తేనే మెట్ట ప్రాంతం మైన ఉదయగిరి రాష్ట్రం బాగుపడుతుందన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నమ్మిన వారిని నట్టేట ముంచే నమ్మకద్రోహి వైయస్ జగన్ అని అటువంటి వారు అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉదయగిరి కళ్యాణమండపం లో జరిగిన టిడిపి నాయకుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ అప్పుల పాలు అయిందన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండి అంటే ఓట్లు వేసిన వారికి సున్నం పూచారని తెలిపారు. మద్యం మైనింగ్ ఇసుక దోపిడీలతో దోచుకోవడం దాచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదు అన్నారు.

కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ.. అత్యంత చైతన్య కలిగిన ఉదయగిరి నియోజకవర్గంలో 2024 మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యంత మెజారిటీతో గెలవబోతుందని మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి తెలిపారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీ చెందిన వారిని ఎమ్మెల్యే చేశారన్నారు. అదేవిధంగా బెజవాడ గోపాల్ రెడ్డిని ఓడించారన్నారు. బీసీ వర్గానికి చెందిన పొన్నుబోయిన చెంచు రామయ్యని గెలిపించారన్నారు. ఆ తర్వాత బిజెపి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని ఆ తర్వాత ఇండిపెండెంట్ అభ్యర్థి కంభం విజయరామిరెడ్డి అయిన నన్ను గెలిపించారన్నారు. కూటికి పేదవారైనా గుణానికి కాదని కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంత ప్రజల తీర్పు ఉంటుందన్నారు. నాలుగు పర్యాయాలు పోటీ చేసి రెండుసార్లు గెలిచిన అనుభవం, ప్రజల నాడితో చెబుతున్నాను వచ్చేది టిడిపి ప్రభుత్వం గెలిచేది కాకర్ల సురేష్ అన్నారు. గతంలో ఇద్దరు ఒకటైతే గెలిచేవారమని ఇప్పుడు నలుగురం అయ్యామని అత్యధిక మెజార్టీ సాధించాలన్నారు.

చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్ బాగుండాలన్న పరిశ్రమలు రావాలన్న యువతకు ఉద్యోగాలు కావాలన్నా రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి రావాలని మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు వల్లే ఇవన్నీ సాధ్యమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ పేర్కొన్నారు.

అనంతరం ఉదయగిరిలో జరిగిన పరిచయ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఒక్కసారి అని అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. రాష్ట్రంలో రోడ్లు దారుణంగా తయారయ్యాయి అన్నారు. పది రూపాయలు ఇచ్చి రూ.100 తీసుకుంటున్న జగన్మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపించాలన్నారు. కనుక తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కలిసికట్టుగా పనిచేసి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కాకర్ల సురేష్‌ని గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత్ కుమారి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ రియాజ్ సీతారాంపురం సర్పంచ్ భాగ్యమ్మ జనసేన రాష్ట్ర కమిటీ మెంబర్ భోగినేని కాశీ రావు కార్యదర్శి అలూరు రవీంద్ర ఉదయగిరి మండల అధ్యక్షులు కొల్లూరు సురేందర్ రెడ్డి ఉదయ్ నాయకులు కుర్ర కృష్ణ యాదవ్ సీతారాంపురం అధ్యక్షులు తాటిచెట్టి శ్రీనివాసులు ఉదయగిరి మండల నాయకులు పసుపులేటి తిరుపతయ్య బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు జనసేన జోన్ ఇంచార్జ్ కే వెంకటేశ్వర్లు మూడు మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి కన్వీనర్ల నాయకులు, కార్యకర్తలు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిట్ ఇన్చార్జిలో బూత్ కన్వీనర్ లో అభిమానులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పేదల పెన్షన్లపై జగన్ నీచ రాజకీయం

- వాలంటీర్లు లేకపోతే సచివాలయ సిబ్బందితో ఇవ్వడానికేం రోగం
- పెన్షన్ సొమ్ము పెత్తందార్లకు దోచిపెట్టి వృద్ధుల్ని రోడ్డుపాలు చేసిన నీచుడు జగన్ రెడ్డి
- టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ధ్వజం



విజయవాడ (చైతన్యరథం): పెన్షన్ల పంపిణీ పేరుతో నీచ రాజకీయానికి చేస్తున్న జగన్‌రెడ్డికి పేదలంతా ఏకమై తగిన బుద్ధి చెప్పడం తథ్యమని టీడీపీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ధ్వజమెత్తారు. విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కరోనా సమయంలో మద్యం అమ్మకాల కోసం టీచర్లను కాపలా పెట్టారు. సినిమా థియేటర్ల దగ్గర ఎమ్మార్వోలు, ఆర్డీవోలను పెట్టారు. ఇప్పుడు సచివాలయ సిబ్బందితో పెన్షన్లు పంపిణీ చేయడానికి ఏం మాయరోగమని ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.35 లక్షల మంది సచివాలయ సిబ్బంది ఉన్నారు. మరో 50 వేలకు పైగా వీఆర్వోలు, వీఆర్వేలు, మెప్మా సిబ్బంది అందుబాటులో ఉన్నారు. ఈ లెక్కన సగటున ఒక్కక్కరూ 30-40 మందికి పెన్షన్ పంపిణీ చేస్తే సరిపోతుంది. ఈ ప్రక్రియ మొత్తం గంటలో పూర్తి చేయొచ్చు. కానీ, ఉద్దేశ్యపూర్వకంగా సచివాలయాల వద్దకు పిలిపించి ఎండలో అవస్థలకు గురి చేయిస్తున్నారు. ఇళ్ల వద్దనే పెన్షన్ ఇచ్చేందుకు కలెక్టర్లు అంతా సంసిద్ధమని తెలిసినా, సెర్ప్ సీఈవో మురళీధర్ రెడ్డి, సీఎస్ జవహర్ రెడ్డి వారి నిర్ణయాన్ని కాదని సచివాలయాల వద్దేనంటూ ఉత్తర్వులిచ్చారు. జగన్ రెడ్డి రాజకీయ కుట్రలో వీరంతా భాగస్వాములై ప్రజల్ని ముప్పుతిప్పలు పెడుతున్నారు. వాలంటీర్లతో పెన్షనర్లను బెదిరించే కుట్రలను ఎన్నికల సంఘం అడ్డుకోవడంతో, పెన్షన్ల పేరుతో వృద్ధుల్ని వేధిస్తున్నాడు. ఈ రోజు నుండి పెన్షన్లు సచివాలయాల వద్దే పంపిణీ చేస్తారని తెలిసినా, మధ్యాహ్నం వరకు నగదు అందుబాటులో లేకుండా చేసి వృద్ధుల్ని ముప్పుతిప్పలు పెట్టించాడు. రాజకీయం కోసం వృద్ధుల్ని అవస్థలపాలు చేసే జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టే వరకు ప్రతి ఒక్కరూ పని చేయాలని వీరంకి వెంకట గురుమూర్తి పిలుపునిచ్చారు.

# బీసీలను మోసం చేసిన వైసీపీని గద్దె దించాలి

పిలుపునిచ్చిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): బీసీలను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని మాజీమంత్రి కొల్లు రవీంద్ర బీసీలకు పిలుపునిచ్చారు. బుధవారం మచిలీపట్నంలో కాగిత వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఎన్నికల్లో బీసీలను మాయమాటలతో మోసం చేసి వారిని నట్టేట ముంచేశారని, ఈ అరాచక వైసీపీ ప్రభుత్వాంపై బీసీలే ఉక్కుపాదం మోపి సాగనంపాలని అన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. గత చంద్రబాబు పాలనలో బీసీలకు పెద్దపీట వేసి వారికి కార్పొరేషన్ల ద్వారా రుణాలు, చేతివృత్తుల పరికరాలు, చంద్రన్న బీమా, విద్యార్థులకు గురుకుల స్థాయి విద్య, విదేశీ విద్య, రాజకీయంగా ప్రాధాన్యత ఇచ్చిందని నేటి ప్రభుత్వం బీసీలను కుర్చీ, పైసా నిధులులేని కార్పొరేషన్లు, వారికి అందాల్సిన రాజకీయ రిజర్వేషన్లు హరించేశారని అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలకు చెందిన 30 రకాల పథకాలను పూర్తిగా రద్దుచేసి వారిపై హత్యలు, దౌర్జన్యాలు, భూ దోపిడీలు, అక్రమ కేసులు బనాయించి పూర్తిగా అణగ దొక్కారని మండిపడ్డారు. రాబోయే మన ఉమ్మడి ప్రభుత్వంలో బీసీలకు ఉన్నత స్థానం కల్పించి కార్పొరేషన్లు పునరుద్ధరణ, బీసీ రక్షణ చట్టం, 50 ఏళ్లకే 4000 పెన్షన్, విదేశీ విద్య తోపాటు రద్దయిన పథకాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. మచిలీపట్నం నియోజకవర్గంలో ప్రతి బీసీ తన సోదరులతో సమానమని వారికి ఎలాంటి సమస్య వచ్చిన పరిష్కారానికి అందుబాటులో ఉంటానని ప్రభుత్వపరంగా అందాల్సిన ప్రతి పథకాన్ని వారి గడపకు చేర్చే బాధ్యత తీసుకుంటానని ధీమాగా చెప్పారు. గత ఐదేళ్లుగా వైసీపీ రాక్షస పాలన కొనసాగుతోందని వైసీపీ నాయకులు చేసిన అరాచకాలకు బదులుగా రాబోయే ఎన్నికల్లో తమ ఓటుతో తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛమైన తాగునీరు, ఉపాధికి పారిశ్రామిక వాడలు, వ్యవసాయదారిత పరిశ్రమలు, ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. బీసీలు పడిన కష్టాలకు బదులుగా వారికి వచ్చే ఎన్నికల్లో బీసీల సత్తా చాటి ఈ దౌర్జన్య పాలనకు స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, జనసేన ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణ, గోకుల్ శివ, కోమటి శ్రీనివాస్, లంకె నారాయణ ప్రసాద్, కుంచె నాని, గడ్డంరాజు, కొరియర్ శ్రీను, కాగిత గోపాల్‌రావు, లంకె శేషగిరి, బలెం బాలకృష్ణ, నాగ మునేశ్వరావు, సురేష్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, శివాజీ, సలీం, వనరాజు, ఈడే దాసు, రాయన శివ, రాంబాబు, అబ్దుల్, ఖదీర్, మహేష్, రుబెన్, సాయి, నాగేంద్ర, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎన్డీయేతో పొత్తు

- జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలి
- బొండా ఉమామహేశ్వరావు పిలుపు



విజయవాడ (చైతన్యరథం): ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌ను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని నియోజకవర్గ ప్రజలకు టీడీపీ నేత బొండా ఉమామహేశ్వరావు పిలుపునిచ్చారు. బుధవారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొండా ఉమా మాట్లాడుతూ... నియోజకవర్గంలో తాము అధికారంలోకి ఉండగా చేసిన అభివృద్ధే తప్ప... వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసేదేమి లేదన్నారు. చంద్రబాబు అనుభవం, పవన్ కళ్యాణ్ నిబద్ధత రానున్న రోజుల్లో ప్రజలకు మేలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రయో జనాల కోసమే ఎన్డీయేతో పొత్తుపెట్టు కోవడం జరిగిందని, రాష్ట్రాభివృద్ధి తమ ముఖ్య లక్ష్యమన్నారు. వైసీపీ పాలనలో నిత్యావసరాల ధరలు భారీగా పెరిగాయని, పెట్రోల్, డీజిల్, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్‌ఛార్జీలు భారీగా పెంచేశారని అన్నారు. దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చెత్తపై పన్నులు వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం సాధించడం ఖాయమని బొండా ఉమా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# కుట్రలు మాని ఇళ్ల వద్దకే పింఛన్ల పంపిణీ చేయాలి

**- పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన జీవీ ఆంజనేయులు**



పల్నాడు (చైతన్యరథం): వైసీపీ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం అమలు చేస్తోన్న కుట్రలు మాని పింఛన్లు ఇంటికే పంపిణీ చేయాలని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఇదే విషయంపై బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఆయన.. వృద్ధులు, దివ్యాంగులు ఇబ్బందిపడకుండా వారి ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు ఇవ్వాలని కోరారు. కావాల్సినంత మంది సచివాలయ సిబ్బంది ఉండి, ఇంటిటికీ వెళ్లి పంపిణీ చేసే అవకాశమున్నా... జగన్ రెడ్డి ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా వృద్ధులు, దివ్యాంగుల్ని ఇబ్బంది పెడుతోందన్నారు. ఇదే విషయంపై వినుకొండలో జరిగిన ముస్లిం మైనార్టీ, నూర్‌బాషాల ఆత్మీయ సమావేశం వేదిక నుంచే కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు జీవీ. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పింఛన్ల పంపిణీకి తక్షణమే లబ్దిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో 3, 4 గ్రామాలకు కలిపి ఒకచోటే సచివాలయం ఏర్పాటు చేశారని.. అలాంటి ప్రాంతాల్లో పింఛన్లు తీసుకోవడానికి లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏ గ్రామానికి ఆ గ్రామంలోనే పింఛన్లు పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. త్వరితగతిన లబ్ధిదారులకు పింఛన్లు అందేలా చూడాలన్నారు. జీవీ ఆంజనేయులు కోరిక మేరకు పల్నాడు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. గ్రామాల వారీగా పింఛన్లు పంపిణీ చేసేందుకు చర్యలు చేపడతామని ఆంజనేయులుకు తెలిపారు.

## పామూరులో వైసీపీ నుండి టీడీపీలోకి వలసలు



కనిగిరి చైతన్యరథం: కనిగిరి నియోజకవర్గంలో వలసల పర్వం కొనసాగుతుంది అందులో భాగంగా బుధవారం పామూరు పట్టణంలోని తూర్పు వీధికి సంబంధించిన కాపు సోదరులు భారీ సంఖ్యలో వచ్చి కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో సి.ఎస్ పురం మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయిళ్ల నారాయణరెడ్డి (బిఎన్ఆర్) ఆధ్వర్యంలో కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ నరసింహారెడ్డి సమక్షంలో పామూరు పట్టణానికి చెందిన తూర్పు వీధి మొత్తం టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులు ఐటీ రంగాల్లో దూసుకుపోతున్నారని బటన్ రెడ్డి బటన్ నొక్కితే విద్యార్థులు తాము చదివిన చదువులకు విలువ ఉండదని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ఎన్నో ఐటి కంపెనీలు తీసుకొచ్చి ఆంధ్ర ప్రజల, ఆంధ్ర విద్యార్థుల కోరికలు తీర్చే ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు అని ఉగ్ర నరసింహ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు చూస్తే ప్రభుత్వ ఉద్యోగాలు లేక విద్యార్థులు ఐటి ఉద్యోగాలు కోసం ఎదురుచూస్తున్నారని భవిష్యత్తులో బంగారు బాట చంద్రబాబునాయుడుతో సాధ్యమవుతుందని ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఈ రాష్ట్ర భవిష్యత్తు ఈ రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తు చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ సిఎస్ పురం మాజీ సింగల్ విండో చైర్మన్ బోయిళ్ల నారాయణరెడ్డి (బిఎస్ఆర్) బైరెడ్డి జయరామిరెడ్డి, కావిటి సుబ్బయ్య, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, ఉప్పలపాటి హరిబాబు, పందిటి హరీష్, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# నందిగామలో అధికారపార్టీ నేతల ప్రోద్భలంతోనే దాడులు

**- టీడీపీ కార్యకర్తలపై దాడిని ఖండించిన మాజీమంత్రి దేవినేని ఉమా**



మైలవరం (చైతన్యరథం): నందిగామలో వైసీపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని వారి ప్రోద్భలంతోనే ప్రజలు, టీడీపీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వసూల్ బ్రదర్స్ దుర్మార్గాలను ఎదిరించి తంగిరాల సౌమ్య వీరోచితంగా పోరాడుతుందని కొనియాడారు. నందిగామలో వైసీపీ మూకల దాడికి గురైన నల్లని కిషోర్ నరసింహారావులను విజయవాడ ఆంధ్ర హాస్పటల్ హార్ట్ అండ్ బ్రెయిన్ విభాగంలో వారి పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వైసీపీ మూకల దాడిని తీవ్రంగా ఖండించిన దేవినేని ఉమా మాట్లాడుతూ... నందిగామలో వసూల్ బ్రదర్స్ దుర్మార్గాలను ఎదిరించి తంగిరాల సౌమ్య వీరోచితంగా పోరాడుతుందని, నల్లాని కిషోర్, నల్లాని నరసింహారావుల ఇంటికి మొండితోక జగన్మోహన్‌రావు ప్రచారానికి వచ్చి.. వారిపై వైసీపీ నాయకులు రాళ్లతో ఇటుకలు, కర్రలతో దాడి చేయడం అమానుషమన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన సందర్భంలో కూడా కొంతమంది అధికారులను అడ్డుపెట్టుకొని ఇటువంటి దాడులు చేయడం దుర్మార్గమని, మొండితోక బ్రదర్స్ దాడులు దౌర్జన్యాలతో భయాందోళన సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా రాజధాని అమరావతిని దెబ్బతీయడం వలన భూముల విలువ కోల్పోయి, ఉపాధి దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికార పార్టీ నేతల తీరను ప్రశ్నించిన వారిపై గుండా గిరి దాడులు చేసి తిరిగి వాళ్ళ పైనే తప్పుడు ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. నందిగామ డీఎస్పీ సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి దాడులకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. తూ తూ మంత్రంగా కేసులు పెట్టి మళ్లీ ఇటువంటి అరాచక శక్తులను ప్రోత్సహిస్తే ఇంకా దాడులు పెరిగే అవకాశం ఉందని, రాడ్లు, ఇటుక రాళ్లు, కర్రలతో కొట్టిన అన్ని దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదు అయ్యాయని, కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయవాడ, నందిగామ డీఎస్పీ, సంబంధిత ఎస్సై, సీఐ స్పందించాలన్నారు. ఇటువంటి దౌర్జన్యకర సంఘటనలు భవిష్యత్తులో మళ్లీ మళ్లీ జరగకుండా పోలీసు యంత్రాంగం బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సంఘటనపై వెంటనే చర్యలు తీసుకుని నిందితులను అరెస్టు చేయాలని, లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీ ఆందోళన కార్యక్రమానికి దిగుతామని దేవినేని ఉమా వ్యాఖ్యానించారు.

# జగన్ అరాచక పాలన నచ్చకే టీడీపీలోకి వలసలు

***- నక్కా ఆనందబాబు సమక్షంలో పార్టీలోకి చేరికలు***



వేమూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబు సీఎం అయితేనే సాధ్యపడుతుందని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. బుధవారం గుంటూరులోని ఆయన క్యాంపు కార్యాలయంలో వేమూరు నియోజకవర్గ అమృతలూరు మండలం తురిమెళ్ళ గ్రామంలోని దళితవాడకు చెందిన వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి నక్కా ఆనందబాబు టీడీపీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆనందబాబు మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి కుంటుపడిందని, ఉపాధి అవకాశాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సీఎం జగన్ అరాచక పాలన నచ్చకే వైసీపీని వీడి టీడీపీలోకి చేరేందుకు వైసీపీ కార్యకర్తలు ముందుకు రావడం హర్షణీయమన్నారు. ప్రజల్లో మార్పు మొదలైందని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ముంగర శ్రీకాంత్, అద్దంకి వర ప్రసాద్, మన్నవ రాంబాబు, పెరికలపూడి ఇజ్రాయెల్, కత్తి సోమశేఖర్, స్వతంత్ర అరుణ్ కుమార్,జాలాది రమేష్, మన్నవ ప్రసన్న కుమార్,పాగళ్ళ సురేష్, రెడ్డి ఐజాక్,మన్నవ సూర్య, ప్యార్లి వంశీ, యలవర్తి సూర్య, బేతాళ మనోజ్ కుమార్,భూతపాటి సురేష్, రంగి రాజు, రంగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ నేతలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి

**- నందిగామ ఎన్నికల ప్రచారంలో నెట్టెం రఘురామ్, తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): నియోజకవర్గంలో అధికారా పార్టీ నేతల ఆగడాలు రోజు రోజుకు పెచ్చుమీరుతున్నాయని, ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ ఎన్నికల కోడ్‌ను అతిక్రమిస్తున్న వైసీపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై ఈసీ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ డిమాండ్ చేశారు. టీడీపీ నేతలపై దాడులకు పాల్పడటమే కాకుండా తిరిగి ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. బుధవారం నందిగామ పట్టణంలోని ఒకటో వార్డులో కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్యతో కలిసి నెట్టెం రఘురామ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అరాచకాలను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ నేతలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, టీడీపీ మినీ మేనిఫెస్టోలో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. రాష్ట్రానికి అమరావతే ఏకైక రాజధానిగా ఉంటుందని, అభివృద్ధి వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలు సమాన అభివృద్ధి చెందాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి తంగిరాల సౌమ్య, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని చిన్నిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా టీడీపీ శంఖారావం

**- రాష్ట్ర టీడీపీ నేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు**



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో బుధవారం గ్రామ తెలుగుదేశంపార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో వల్లభనేని బాలశౌరీని, గన్నవరం అసెంబ్లీకి యార్లగడ్డ వెంకట్రావును గెలిపించాలని ఇంటింటికి తిరిగి శంఖారావం క్యాలెండర్లను, కరపత్రాలను గ్రామ టీడీపీ ప్రజా ప్రతినిధులతో కలిసి టీడీపీ నేత ఆళ్ళ వెంకటగోపాలకృష్ణారావు కోరారు. తెలుగుదేశం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి యార్లగడ్డ వెంకట్రావు చేపట్టబోయే అంశాలను ప్రజలకు వివరించారు. బాపులపాడు మండలంలో వైసీపీ ప్రభుత్వం రద్దుచేసిన పోలవరం కుడి కాలువ, బందారుగూడెం వద్ద 137వ కిలోమీటర్ నుంచి ఏలూరు కాలువ వరకు అనుసంధానం చేసి రూ.15 కోట్ల ఖర్చుతో చేపట్టిన పథకాన్ని సత్వరమే పూర్తి చేసి డెల్టా రైతుల సాగునీటి కష్టాలు తీర్చటం, బ్రహ్మలింగయ్య చెరువును రిజర్వాయర్‌గా మార్చి గన్నవరం మెట్ట ప్రాంతంలో త్రాగునీరు, సాగునీరు ఇబ్బందులను తొలగించటం, నియోజకవర్గం వ్యాప్తంగా 15వేల మంది అర్హులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వటం, మలవల్లి పారిశ్రామికవాడలో పూర్తిస్థాయి పరిశ్రమలు ఏర్పాటు చేసి 15,000 మందికి ప్రత్యక్షంగాను 5,000 మందికి పరోక్షంగానూ ఉద్యోగ, ఉపాధి కల్పించటం, ఏలూరు కాలువ, రామవరప్పాడు, ఎనికెపాడు దగ్గర వంతెనలు నిర్మించి ప్రజలకు రహదారు ఇబ్బందులను తొలగిస్తామని హామీ ఇచ్చారు. గన్నవరంలో బహుళ జాతీయ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి కల్పిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటితో గెలిపించాలని ఆళ్ళ గోపాలకృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమన్వయంతో ముందడుగు వేద్దాం

- ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపిద్దాం
- విజయనగరంలో అశోక్ గజపతిరాజు సమక్షంలో పార్టీలోకి చేరికలు



విజయనగరం (చైతన్యరథం): అందరిని సమన్వయం చేసుకుంటూ వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు కోరారు. బుధవారం ఎన్డీయే కూటమిలోని జనసేన - బీజేపీ నాయకులు మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు నివాసంలో సమావేశం అయ్యారు. వచ్చే ఎన్నికల్లో అతిథి గజపతిరాజును గెలిపించేందుకు తాము కృషి చేస్తామని, ఎన్నికల ప్రచారం పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామని కూటమి సభ్యులు వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలంతా ఎదురు చూస్తున్నారని, రాక్షస పాలనను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ పాల్గొని ఎన్డీయే కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అతిథి గజపతి రాజు ప్రజల్ని కోరారు.

**టీడీపీలో చేరిన గజపతినగరం మాజీ జెడ్పీటీసీ మక్కువ శ్రీధర్**

గజపతినగరం నియోజకవర్గం నుండి గజపతినగరం మండలం మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీధర్ ఆధ్వర్యంలో సాయి సిద్దార్ధ విద్యాసంస్థ అధినేత సీరంరెడ్డి రామ్ కుమార్, సర్పంచ్ లు కొండ్రోతు అనూష, సూరెడ్డి రామలక్ష్మి, మాజీ ఎంపిటీసి బి.ఈశ్వరరావు, రెడ్డి పాపినాయుడు, మాజీ సర్పంచ్‌లు రెడ్డిప్రసాద్, అల్లు శ్రీను, జగన్నాధరాజు, సూర్యనారాయణరాజులతో పాటు సుమారు 2,000 మంది అశోక్ బంగ్లాలో అశోక్ గజపతి రాజు సమక్షంలో వైసీపీని వీడి వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు.

**విజయనగరంలో అతిథి గజపతి ఎన్నికల ప్రచారం**

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం విజయనగరం పట్టణం 23వ డివిజన్ రంగిరీజు వీధి, బొండాడ వీధి, పేర్ల వారి వేది, ఉల్లి వీధి ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన విజయనగరం శాసనసభ తెలుగుదేశం- జనసేన - బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు ప్రజలందరూ మద్దతు తెలిపి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కట్టాశెట్టి బాబు, జిల్లా కార్యదర్శి మజ్జి రమేష్, ఓబీసీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇమంది అమ్మాజీ, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి గండికోట శాంతి, పట్టణ సౌత్ జోన్ అధ్యక్షులు ఇప్పిలి గోపాలకృష్ణ, ఈస్ట్ జోన్ అధ్యక్షులు కొండల శ్రీనివాస్, వెస్ట్ జోన్ అధ్యక్షులు పసుపు నాటి గిరిబాబు, రూరల్ అధ్యక్షులు కంది సీతారాం, సోషల్ మీడియా కన్వీనర్ మజ్జి రామారావు, పచ్చిపాల శ్రీనివాస్, సోమ మహేష్, ధనలక్ష్మి వెంకటలక్ష్మి, శంకర్, రాజేష్, జగన్నాథం, అప్పారావు దొర, అబ్దుల్ ఆదిల్, ప్రసాద్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జమ్ము రాంబాబు, బోర సూరి, బీజేపీ సేవకులు పాల్గొన్నారు.

## రాజకీయ వేధింపులతో తెలుగుయువతపై అక్రమ కేసులు

- నాలుగేళ్ల నాటి కేసుల్ని తిరగదోడుతున్న పోలీసులు
- ఆగ్రహం వ్యక్తం చేసిన రావిపాటి సాయికృష్ణ



గుంటూరు (చైతన్యరథం): ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ కక్ష సాధింపులో భాగంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా పోలీసులు అక్రమకేసులు నమోదు చేస్తున్నారు. పాత కేసుల్ని తిరగదోడి మరీ నోటీసుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తాజాగా గుంటూరులో జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న సాయికృష్ణ విషయం తెలుసుకొని విస్తుపోయాడు. నాలుగేళ్ల నాటి కేసులలో ఇప్పుడు 41/ఏ నోటీసులు ఇవ్వడంతో ఆయన అవాక్కు అయ్యారు. 2020లో కోవిడ్ - 19 నిబంధనలు ఉల్లంఘిస్తూ అమరావతి రాజధాని రైతులకు మద్దతుగా ర్యాలీ నిర్వహించామని, ఆనాడు దొంగచాటుగా తమపై క్రైమ్ నంబరు: 1016/2020లో Under Sections 341, 188, 269, 270, 271, R/w 34 IPC, 3 Epidemic Diseases Act, 51 Disaster Management Act-2005 క్రింద తాజాగా నోటీసులు ఇవ్వడం పూర్తిగా కక్ష సాధింపులో భాగమేనన్నారు. తనపై పాత కేసులను తిరగదోడి వచ్చే ఎన్నికల్లో పాల్గొనకుండా పోలీసులతో అడ్డుకునే ప్రయత్నం జరుగుతోందన్నారు. పిలిచినప్పుడు విచారణకు హాజరు కావాలంటూ అరండల్‌పేట పోలసులు నోటీసులు అందజేశారని, న్యాయవాది కాళిదాసు సమక్షంలో సాక్షులుగా తెలుగుదేశం నాయకులు కసుకుర్తి హనుమంతరావు, శొంఠినేని అనిల్‌లతో కలిసి నోటీసులు అందుకోవడం జరిగిందని సాయికృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఏ తప్పు చేయలేదని, న్యాయం తమవైపు ఉందని పోలీసులకు పూర్తిగా సహకరిస్తామన్నారు.

## ఖజానాలో డబ్బులు లేకే ప్రతిపక్షాలపై నిందలు

- మండిపడ్డ వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): ప్రభుత్వ ఖజానాలో డబ్బులు తన సొంత కాంట్రాక్టర్లకు జగన్ చెల్లించుకోవడం వలన ఖజానా కాళీ అయ్యి పింఛన్ల పంపిణీ ఆలస్యమైంది తప్ప దీనిలో వేరే కోణమే లేదని అన్నారు పామర్రు నియోజకవర్గ కూటమి అభ్యర్థి వర్ల కుమార్ రాజా. ఆర్థిక సంవత్సరం ప్రారంభం కారణంగా అప్పులు తేవడం ఆలస్యమవుతుందని, అందువలన ఏప్రిల్ 3 వ తేదీ తరువాతనే పింఛన్ల పంపిణీ చేస్తామని జగన్ మానస పుత్రిక సాక్షిలో గత నెల 29 న ప్రకటన చేసారని, ఈలోపు కేంద్ర ఎన్నికల సంఘం పించన్ల పంపిణీకి వాలంటీర్లను దూరంగా ఉంచాలని చెప్పడంతో, వలంటీర్ల ద్వారా ఎన్నికల ప్రచారం చేసుకుందాం అని నిర్ణయించుకున్న జగన్ కంగుతిని ప్రతిపక్షాలపై బురద జల్లుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మిర్చి పరిశ్రమ కూలీలకు కనీస సదుపాయాలు కల్పించాలి

- మహిళా కూలీలతో గల్లా మాధవి మాటమంతి



గుంటూరు (చైతన్యరథం): ఆసియా ఖండంలోనే అతి పెద్ద మిర్చి యార్డ్ ఉంది గుంటూరులోనేనని, ఈ యార్డుపై కొన్ని లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారని... అక్కడ పనిచేసే కూలీలకు సరైన సదుపాయాలు లేకపోవడం విచారకరమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి వ్యాఖ్యానించారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీరామ్ నగర్‌లోని మిర్చి పరిశ్రమలోని కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా మహిళా కూలీలు తమ సమస్యలను మాధవి ముందు ఏకరవుపెట్టారు. ఈ మిర్చి పరిశ్రమలో పని చేసే వారికి 45 ఏళ్లకే గుండెపోటు వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని, యార్డులో పనిచేసే మహిళా కూలీలకు సరైన "టాయిలెట్ల వసతి కూడా లేకపోవడం దారుణమన్నారు. ఈ విషయంలో నగరపాలక సంస్థ వెంటనే స్పందించి ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే టాయిలెట్లను ఏర్పాటు చేస్తామన్నారు. అనేక మందికి తమకు సొంత నివాసాలు కూడా లేవని, వస్తున్న కూలీ డబ్బులతోనే తమ కుటుంబాలను నడపాలంటే బ్రతుకు భారం అవుతుందని మహిళా కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మాధవి తామున అండగా ఉంటానని, ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే మౌలిక సదుపాయాల ఏర్పాట్లలో చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరం అనిత, కురంగి శ్రీనివాస్, షాహిద్ బాబు, దాసరి జ్యోతి, చెంబేటి మణికుమారి,దొంత నాగ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో విజయానికి పోల్ మెనేజ్‌మెంట్ ఎంతో ముఖ్యం

- టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం): ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు విజయం సాధించాలంటే పోల్ మెనేజ్‌మెంట్ పక్కాగా ఉండాలని గన్నవరం నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు పార్టీ శ్రేణులకు సూచించారు. ఉంగుటూరు మండలంలోని పలు గ్రామాల బూత్ స్థాయి నాయకులతో బుధవారం సాయంత్రం ఉంగుటూరులో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టతపై గ్రామాల వారీగా నాయకులతో సమీక్ష జరిపారు. ఆయా గ్రామాల్లో టీడీపీ నాయకులు అందరూ సమర్థవంతంగానే పనిచేస్తున్నారని, అలసత్వం లేకుండా కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. మూడు పార్టీల నాయకులు సమిష్టిగా పనిచేస్తూ భారీ మెజార్టీ సాధించేలా కృషి చేయాలని ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. మూడు పార్టీల సానుభూతిపరులు, నాయకులు, కార్యకర్తలు, అందరూ ఓటింగ్లో పాల్గొనేలా కృషి చేయాలని సూచించారు. దొంగ ఓట్లు పడకుండా అడ్డుకోవాలని, ముందుగానే ఓటరులిస్టులు పరిశీలించి ఓటర్లపై అవగాహనకు రావాలని సూచించారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెల రూ. 4వేలు పింఛన్ ఇంటివద్దకే పంపిస్తామన్న విషయం పింఛన్ లబ్ధిదారులకు తెలియజేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోతోపాటు గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి తాను చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి బచ్చుల బోసు, మండల పార్టీ అధ్యక్షులు ఆరుమళ్ల కృష్ణారెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కొండేటి కొండలు, మచిలీపట్నం పార్లమెంటరీ కార్యదర్శి కొండేటి వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి ఆళ్ల హనోక్, మహిళా అధ్యక్షురాలు మండవ రమ్య, మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో సుజనా చౌదరి గెలుపు ఖాయం

టీడీపీ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ - 34,35 డివిజన్ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యాఖ్యానించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ కూటమి అభ్యర్థిగా సుజానా చౌదరిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. బుధవారం విజయవాడలో జరిగిన పశ్చిమ నియోజకవర్గం 34, 35 డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కేశినేని శివనాథ్ (చిన్ని) ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సుజానా చౌదరిపై వైసీపీ నాయకుడు కేశినేని నాని ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం సరికాదని, నాని రంగులు మార్చే ఊసరవెల్లి కంటే దారుణమైన వ్యక్తి అని మండిపడ్డారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడు అని గూగుల్‌లో టైప్ చేస్తే మొదటిగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పేరు వస్తుందని, అలాంటి వ్యక్తి దగ్గర పనిచేస్తున్న కేశినేని నాని... తమపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటున్నారు.